-:జాతకఫలములు:-

జననేది, జనకాల ఘటికలు, ప్రస్తుత వయస్సుతో 2 అరచేతుల ముద్రలు పంపిన యెడల జాతకుని ఆయురారోగ్యములు; కళత్రసుఖము, సంతోషము, ఉద్యోగము మొదలగు 24 ఫలములు వ్రాసి రు 2-4-0 లకు వి. పి. గా పంపెదము 5 ప్రశ్నలకుగాని, 1 రకపు మాసవారీ ఫలములకుగాని రు 1-4-0 అగును.

ఆకెళ్ల వేంకటశాస్త్రి, గోపాలపురము.

(వయా) తణుకు, తూర్పుగోదావరిజిల్లా.

Reg. No. 1118.

ఆంధ్రపత్రిక

విడిపత్రిక ఒక అణా.

Founder ; K. NAGESWARA ROW

VOL 31· THE ANDHRA PATRIKA MADRAS, FRIDAY. 23-3-1945 No, 292

GOOD SHINING! TEL. STARLO BEST QUALITY!! ESTD. 1923 CHEAP RATES!!!
INDIAN STARLO DIAMONDS REGD.
SIZE
½, ¾, ⅞, 1 100 Rs. 25
2½, 3, 4, 5 " " 17
6, 7, 8, 9 & 10 " " 15
11 To 20 " " 14
APPLY T. S. J. SUBRAMANIA CHETTY JEWELLER TRICHINOPOLY
ORDER WILL BE SENT ACCORDING To MARKET FLUCTUATIONS

బ్రిటిష్ ప్రభుత్వంతో సమాలోచనకు వైస్రాయి లండను ప్రయాణం

"ఇక్కడ మా ఆదుర్దాకూడా ప్రతిష్టంభన తొలగాలనే"

వేవెల్ ఆగమనంపై అమెరి వివరణ

లండన్, మార్చి 21: లార్డు వేవెల్ ఇచటికి వచ్చినపుడు భారత రాజ్యాంగ భవితవ్యం చర్చించటం స్వాభావికమేనని భారత రాజ్యాంగ కార్యదర్శి ఎమెరీ ఈ మధ్యాహ్నం పత్రికా ప్రతినిధుల సభలో చెప్పాడు.

1942 మార్చిలో బ్రిటిషు ప్రభుత్వం క్రిప్స్ సూచనలతో వెళ్లడించి తదనంతరం ధృవపరుస్తూ వచ్చిన విధానమే ఇప్పటికీ చెల్లుతుందని ఎమెరీ చెప్పాడు.

క్రిప్స్ ప్రతిపాదన ఆలాగుంచి మరో పద్ధతికి భారతదేశంలోని ప్రధానరాజకీయ పక్షాలు ఒప్పుకుంటలేనే సఖ్యత ఎక్కడా గోచరించదు. ఇది చింతనీయమే. రాజ్యాంగ దుస్థితి అంతరించవలెననుకొనేవారితో పాటు వైస్రాయీ, బ్రిటిషు ప్రభుత్వమూ కూడా అలాగే ఆత్రపడుచున్నారు.

ఎప్పుడు ఇదేవిషయమై ఆలోచిస్తున్నారు, సర్ తేజబహదూర్ సప్రూగారి అధ్యక్షతన సమాధాన సంఘంవారు చేస్తున్న కృషిపాదరంగా వీక్షిస్తున్నారు. పర్యవసానంకోసం కాతుకంతో నిరీక్షిస్తున్నారు.

వైస్రాయి రావటంవలన వెన్వెంటనే ముఖ్య నిర్ణయాలు తేలగలవనే ఊహను అంగీకరించటం పాడికాదని ఎమెరీ చెప్పాడు. అయితే వేవెల్ వెళ్లిన ఈ 18 నెలల్లో చాలా సంధానంచేసి. వేవెల్ ప్రయత్నాలు ఆశించిన ఫలితం చేసుకున్నాడు కనుక ఈ సమయంలో వైస్రాయినే దగ్గర పెట్టుకొని సంగతి సందర్భాలు యావత్తూ తోడి మంత్రులు సింహావలోకనం చేయటానికి వేవెల్ ఆగమనం ఎంతో యోగ్య పడుతుందని ఎమెరీ తెలిపాడు.

ప్రాచ్యయుద్ధ ప్రశ్నలు

వేవెల్‌తో చర్చలు

జర్మనీని ఓడించిన తర్వాత యుద్ధ సమాప్తి ఉరవడిని జపానుమీదకు తిప్పవలసి ఉంటుంది కనుక అప్పట్లో తలెత్తిన కొత్తసందర్భాలను గురించి వైస్రాయితో బ్రిటిషు ప్రభుత్వంవారు చర్చిస్తారు. భారత రాజకీయ సమస్యకూడా, విచారిస్తారని తెలుస్తున్నట్లుగా రాయిటర్ రాజకీయ విలేఖరి తెలుపుతున్నాడు.

ఏప్రిల్ 25 న సాన్‌ఫ్రాన్సిస్కోలో జరిగే భద్రతా సభకు ముందుగా ఇక్కడ జరగనున్న సామ్రాజ్యసభికూ, వేవెల్ రాకకూ ఏమీ ప్రసక్తిలేదు.

ఇంతకుముందు వేవెల్ భారత సేనానిగా ఉండినాడు. వైస్రాయిగా పనిచేసి 18 నెలలైంది. భారతదేశ పరిస్థితులు, అక్కడి సమస్యలు ఆయనకి కొట్టిన పిండి అయినవనీ, సమగ్ర స్వరూపం ఇప్పటికి ఆయనకు పొడగట్టిందనీ భావిస్తున్నారు. అందువల్ల ఆయన అభిప్రాయాలు బ్రిటిషు ప్రభుత్వానికి నివేదించుకునే ఏలు కల్పించటం భాగ్యమనుకున్నారు.

హిందూస్తాన్ వైస్రాయి ఉద్యోగం చేస్తుండగా ఆటవిడుపుగానో లేక ఆరోగ్యం చెడితేనో ఒక్కసారి మాత్రమే వచ్చిపోవటం రివాజుగా ఉండేది. కాని ఉద్యోగ ధర్మాన్నిబట్టి సంప్రదింపులకు ఎప్పుడైనా వచ్చిపోయే నిబంధనకు పార్లమెంటు అంగీకరించియున్నది.

యుద్ధపుతీవ్రత జపానుపైకి మళ్ళింపగా పరిష్కారం కావలసినవి ఎన్నో విషయాలుంటవి. వాటినిగురించి వెంటనే చర్చ అవసరం. దూరప్రాచ్య యుద్ధనిర్వహణం వల్ల భారత ఆర్థిక విధానం చాలా నలుగుడు పడుతుంది. అక్కడికి ఎందరెందరో సిపాయిలు పోతారు. వారి భోజనభాజనాలన్నీ అక్కడనే సప్లయి కావలసి వుంటుంది. ఈ మొదలైన విషయాలన్నీ యుద్ధ దివాణం వారితోను ఇతరశాఖల వారితోను సర్ ఆర్చిబాల్డ్ హైదరీ పిత్తనానా భారత శ్రమికుల సంఘంవారు ఇక్కడ చర్చిస్తున్నారు. వీరితోనేకాక ఉన్నతాధికారితోకూడా సంప్రదించటం అవసరమని ప్రభుత్వంవారు అభిప్రాయపడుతున్నారు.

కేవలం యుద్ధవిధానమేకాక సరఫరాల సంగతి, తిండిపదార్థాల దిగుమతి, మనుష్యుల హంగు మొదలైనవన్నీ విచారించవలసి ఉంటుంది.

రాజకీయంగా వేవెల్ ఖరాఖండీ సూచనలు మనస్సులో పెట్టుకు వస్తున్నాడని ఎవరూ అనక్కర్లేదు కాని బ్రిటిషు ప్రభుత్వం యుద్ధంలో నిమగ్నమై ఉన్నా బ్రిటిషు ఒప్పందాల ప్రకారం భారత రాజ్యాంగ భవితవ్యం నిర్ధారించవలెనే కోకూలక్రిం అంతర్విధానం కాలేదని చెప్పాలి అందువలన రాజకీయక్షేత్రం యాత్రూ ఈ చర్చల్లో కలయజూస్తారు. పరిణామం ఎలా ఉన్నదీ వైస్రాయి చెబితే చాలా ఉపకరిస్తుంది. బ్రిటన్ అవలంబించిన విధానాన్ని ఇంకా ప్రోన్నతీకరించాలని ఆయన ఏమి సూచించినా చాలా సావధాన మనస్సుతో ఆలకిస్తారు.

సత్వరమే భారతీయ సమస్య పరిష్కారం కావలెననే ఎల్లరూ వాంఛిస్తున్నారు. అయితే ఆ పరిష్కారానికి భారతీయ ముఖ్యభాగస్థులవారే ఏకీభావం వల్ల తోడ్పడవలసిన వారని ఉన్నతాధికారి బృందాల్లో అభిప్రాయపడుతున్నారు. అందుకు బ్రిటనే సాయశక్తులా సాయపడుతుంది.

లండన్, మార్చి 21: రాజకీయ బృందాల్లో వేవెల్ రాకను గురించి సుముఖముగానే ఉంది.

పెథిక్ లారెన్స్

పార్లమెంటు లేబరు సభ్యుల్లో ప్రముఖుడు పెథిక్ లారెన్స్ (చిరకాలంనించీ భారత జాతీయ ఆకాంక్షలంటే మనసు పడినవాడు) ఇలా చెప్పాడు: యూరప్ యుద్ధం వేగిరమే పూర్తి కాగలదు కనుక వేవెల్ వచ్చినందున భారత సమస్యా పరిష్కారానికి మరింత దోహదం కలుగుతుం దనిపిస్తున్నది. సర్ జప్రుల్లాఖాన్ ఈ మధ్య చెప్పిన సూచనలు కూడా చర్చిస్తారనే అనుకోవచ్చు. సప్రూ కమిటీవారివల్ల ఏదన్నా తెలిస్తే అది కూడా ఆలోచిస్తారు.

బారత రాజకీయ సమస్యను చర్చిస్తారు

["ఆంధ్రపత్రిక" విలేఖరి]

న్యూఢిల్లీ, మార్చి 21: బ్రిటిషుప్రభుత్వం ఆహ్వానించినందున ఇండియా వైస్రాయి ఫీల్డ్‌మార్షల్ వేవెల్ ప్రభువు ముఖాముఖి సంభాషణలు జరపడానికిగాను లండన్‌కు ప్రయాణమై వెళ్లాడని అధికార ప్రకటన తెలియజేస్తున్నది.

వేవెల్ ప్రభువు తిరిగి భారతదేశం వచ్చేవరకూ ఆయన స్థానంలో గైర్ ఆనరబుల్ సర్ జాన్ కోల్విల్లీ రాజప్రతినిధిగా పనిజేస్తుంటాడు. ఈ నియామకాన్ని చక్రవర్తి ఆమోదించాడు. సర్ జాన్ కోల్విల్లీ ప్రస్తుతం బొంబాయి రాష్ట్రానికి గవర్నర్. భారతదేశంలోని గవర్నర్లందరిలో సీనియర్ ప్రీమీ కౌన్సిలరు ఇతడే. సర్ కోల్విల్లీ వైస్రాయి నియామకాన్నిగురించి ఇండియాప్రభుత్వగెజెటు అసాధారణ ప్రకటన చేసినది. తాత్కాలిక వైస్రాయిగా ఇతడు ఈ రోజు ఫెడరల్‌కోర్టు ప్రధానన్యాయమూర్తి సమక్షంలో ప్రమాణ వచనాన్ని స్వీకరించాడు.

బొంబై గవర్నర్ తాత్కాలిక వైస్రాయి

సర్‌జాన్ కోల్విల్లీ స్థానంలో బొంబై రాష్ట్రానికి తాత్కాలిక గవర్నరుగా సర్ హెన్రీ నైట్‌ను నియమించారు.

సకుటుంబంగా వైస్రాయి ప్రయాణం:

వైస్రాయి వేవెల్ ప్రభువుతోపాటు, ప్రైవేట్ సెక్రటరీ సర్ ఇవాన్ జెంకిన్స్, వేవెల్ సతి, వారి కుమార్తె హంఫ్రీస్‌సతి, హంఫ్రీస్‌సతి చంటిపిల్లా, ఇద్దరు అంగరక్షకులు, రాజకీయ సంస్కరణలశాఖ కమిషనర్ రావుబహదూర్ వి. పి. మీనన్‌గారలు కూడా లండను వెళ్లారు.

రావుబహదూర్ మీనన్‌గారు సర్ తేజ్‌బహదూర్ సప్రూగారి రాజకీయ సామరస్య సంఘ వ్యవహారాలు తెలిసినవారు. ప్రభుత్వంవారికి తెలిసిన వివరాలను మీనన్‌గారు సప్రూకమిటీకి తెలియ జేశారుకూడా.

ముఖ్యంగా రాజకీయ చర్చకోసమేనా?

వేవెల్ ప్రభువు లండను ప్రయాణాన్నిగురించి నిన్నటినుంచి కేంద్రశాసనసభ లాబీ వర్గాలలో రక రకాల వదంతులు వినవస్తున్నవి. ముఖ్యంగా భారతదేశరాజకీయ సమస్యను గురించి చర్చించడానికే వేవెల్ ప్రభువు వెళ్లివుంటాడని వీరి అభిప్రాయం.

సర్ కోల్విల్లీ నియామకం అంతరార్థ మేమిటి?

వేవెల్ ప్రభువు లండనులో మూడు, నాల్గు వారాలపాటు వుండవచ్చు. ఈ పాటి వ్యవధికే తాత్కాలిక వైస్రాయిని నియమించడం అవసరమా అన్న ప్రశ్న రావచ్చు. ఇందుకు కొంతమంది ఇలాసమాధాన చెబుతున్నారు: కేంద్రశాసనసభ సమావేశం జరుగుతున్న ఈ సమయంలో ఆర్థికబిల్లును వైస్రాయి ఆమోదించవలసిన అగత్యం ఏర్పడవచ్చు కాబట్టి సర్ జాన్ కోల్విల్లీని గవర్నరు జనరల్‌గా నియమించివుంటారు.

వేవెల్ ప్రభువు జరిపే సమాలోచనలు

వేవెల్ ప్రభువు లండనులో ముఖ్యంగా భారతదేశ రాజకీయ పరిస్థితిగురించే సమాలోచనలు జరుపుతాడను కోడానికి కారణమేమిటి? వైస్రాయి వేవెల్ కేంద్ర శాసనసభలో కాంగ్రెసుపక్షనాయకుడైన భూలాభాయి దేశాయిగారితోనూ, సర్ తేజబహదూర్ సప్రూగారితోనూ సమాలోచనలు జరిపివున్నారు. లీగ్ నాయకుడైన జనాబ్ జిన్నాగారితో కూడా సంప్రతించేవారేగాని, ఇంతలో జిన్నాగారికి నుస్తిచేసింది; ఆ కారణంగా సమాలోచనలు జరగలేదు. ఇవన్నీ ఇలావుండగా, రాజకీయ సంస్కరణలశాఖ కమిషనర్ మీనన్ గారుకూడా ప్రయాణమైనందున లండనులో ముఖ్యంగా, రాజకీయాలనుగురించే చర్చిస్తారనుకోడానికి తగినంత ఆధారం ఏర్పడుతున్నది. పరిహద్దు రాష్ట్రాలలో కాంగ్రెస్ మంత్రివర్గం ఏర్పడడంకూడా గమనించదగిన విషయమేనని ఢిల్లీ లాబీ వర్గాల అభిప్రాయం.

వేవెల్ ప్రభువు ప్రయాణానికి సంబంధించిన అధికార ప్రకటనలో జపానుపై ఇక జరగవలసిన యుద్ధవిధానాన్ని లండనులో చర్చిస్తారని పొందుపరచబడివున్నది. అందువల్ల రాజప్రతినిధి ముఖ్యంగా భారతదేశ రాజకీయ సమస్యను చర్చించడానికే వెళ్లాడని ఖచ్చితంగా చెప్పలేమే మో! సాన్‌ఫ్రాన్సిస్కో నగరంలో జరిగే మహాసభలో భారతదేశ హోదాకు సంబంధించిన ప్రసక్తిరావచ్చు. కాబట్టి, లండన్‌లోని బ్రిటిషు అధికార్లతో జరిపే సమాలోచనలలో ఆవిషయమై చర్చ నిస్సందేహంగా జరుపుతారనే అనుకోవచ్చు. ఈ విషయమై జరిగే చర్చఫలితం ఏవిధంగా వుంటుందా అని అందరూ ఆదుర్దాగా నిరీక్షిస్తున్నారు.

భారతదేశానికి ఆహారధాన్యాల దిగుమతి ప్రసక్తి, 1935 ఇండియా ప్రభుత్వ చట్టంలోని "మినహాయింపుల" సెక్షన్ ప్రసక్తి కూడా రాకపోవచ్చు. ప్లానింగ్, డెవలెప్‌మెంటు శాఖా సభ్యుడు సర్ ఆర్చిబాల్డ్ దర్శాల్‌గారు వీటి విషయమై బ్రిటిషు ప్రభుత్వంతో సమాలోచన జరుగుతుందని ఇదివరకే ప్రకటించివున్నారు కూడా.

ఏడాదిక్రితం సంగతి

1944 సెప్టెంబరు నాటికి వేవెల్ ప్రభువు వైస్రాయిపదవి స్వీకరించి సంవత్సరం పూర్తి అయిందనీ, భారతదేశ పరిస్థితులను గురించి బ్రిటిషు ప్రభుత్వం వారికి స్వయంగా తెలియజేయడానికిగాను యుద్ధం సమాప్తం కాకపూర్వమే తనకు అవకాశం ఇప్పించవలసిందనీ వేవెల్ ప్రభువు కోరుకున్నాడని న్యూఢిల్లీనుంచి వెలువడిన అధికారప్రకటన తెలియజేస్తున్నది.

1945 వసంతఋతువులో లండను రావడానికి తనకు బహుశా వీలుండవచ్చునని కూడా అప్పుడే ఆయన బ్రిటిషు ప్రభుత్వానికి సూచించాడు. ఆనాటి కోర్కెను అనుసరించే ఆయన ఈ నాడు లండను ప్రయాణం కావడం సంభవించింది. అనేక సమస్యలనుగురించి బ్రిటిషు ప్రభుత్వంతో వేవెల్ ప్రభువు సంప్రతిస్తాడు. జర్మనీ పరాజయానంతరం జపానుపై యుద్ధధిర్వహణకై భారతదేశాన్ని ఆశ్రయంగా పెట్టుకోవడం ఈ సమస్యలలో ఒకటిగా వుంటుంది.

మి. స్వెల్

లేబర్ సభ్యుల్లో ప్రముఖుడు మి. స్వెల్ ఇలా అన్నాడు: ప్రతిష్టంభన తుదముట్టింది పరిష్కరించడానికి ఇదే అదను. భారత పరిస్థితి గురించి, రాజకీయ పర్యవసానాలను గురించి స్వయంగా తెలుసుకున్న లార్డు వేవెల్ ప్రత్యక్షంగా మాట్లాడగలడు. ఈ మధ్య భారతీయుడుగా ఎమెరీ అభిప్రాయ ప్రకటనలు ఎక్కువ అవుతున్నవి. ఇదంతా చూస్తే ఏదో సమాధాన సూచకంగా ఉంది. అందుకు ఈ దేశంలో హర్షిస్తారు. అమెరికాకు రష్యాకు ప్రసక్తి లేకున్నా ఆ దేశాల్లోనూ హర్షిస్తారనుకుంటాను.

రైన్‌వద్ద ఇక వెద్దయుద్ధం?

లడ్విషెఫెన్ మిత్రసేనలవశం

సుప్రీమ్ కార్యాలయం, మార్చి 21: తృతీయ మిత్రసేన బలాలు యీదినం లుడ్విగ్‌షేఫెన్ ప్రవేశించి రైను తీరం చేరటానికి ఆ నగరంనుండా ముందుకు తోసుకొని వెళ్లాయి.

జర్మనులు రైనునది పశ్చిమ తీరమున నిలిచి బలముగా ప్రతిఘటిస్తారనే భయము యిపుడు పూర్తిగా తీరిపోయినందున జర్మనీలోకి పెద్ద పెట్టున విజృంభించటానికి మిత్రబలాలు సమాయత్త మవుచున్నవి. సైనికులు, సేనాధిపతులు యీ విషయంలో మిక్కిలి ఉత్సాహపూరితులై యున్నారు. రైన్ సార్ ప్రాంతంలో ఆగ్నేయ భాగమున ఉత్తరము నుండి దక్షిణానికి 85 మైళ్లు తూర్పునుండి పశ్చిమానికి 50 మైళ్లు విస్తీర్ణంగల భూభాగం తప్ప తతిమ్మ ప్రదేశమంతా మిత్రబలాల స్వాధీనంలోకి వచ్చిందనియే చెప్పవచ్చు.

ఈసార్ రంగంలో సీజ్‌ఫ్రీడ్ శ్రేణి తూర్పున మాత్రమే జర్మనుల స్థావరం కొంత స్థిరంగా నిలచియున్నది. గాని పశ్చిమ తీరమున మాత్రం జర్మన్ బలాల స్థితి చాలా అధోగతిగా నున్నది.

ప్రథమసేన పురోగమనం

రెమెగెన్ స్థావరంలోని అమెరికన్ ప్రథమసేన బలాలు యీదినం శత్రువుల స్వల్ప ప్రతిఘటనను జయించి మూడు మైళ్ల దూరం పురోగమించినవి. ఈ బలాలు సీగ్‌నదిని సమీపించి 7 మైళ్లకు పైగా దాని గట్టును ఆక్రమించుకొన్నవి. శత్రుబలాలు సాగించిన మూడు తిరుగుదాడులు మనవారు తిరుగగొట్టికి. మిత్ర విమానాలు ఉత్తర దూర, రైను దక్షిణ ప్రాంతంమీద భీకరంగా దాడులు సాగించాయి.

మూడోసేన లుడ్విగ్‌షేఫెన్ ప్రవేశించగా యితర బలాలు కైసర్ లాటరన్ దక్షిణదిశగా ముందంజవేస్తూ వీసెంబర్గు వైపునుంచి ముందుకు తోసుకొని వస్తూయుండే సప్తమసేనకు 80 మైళ్లలోకి చేరినవి.

గొప్ప రైనుయుద్ధం ఏక్షణమైన ప్రారంభం కావచ్చు

బర్లిన్, మార్చి 21: రండ్‌సెట్ సేనాని ప్రధాన కార్యాలయమునుండి జర్మన్ ఓవర్సీస్ వార్తాసంఘ యుద్ధ విలేఖరి యిలా చెబుతున్నాడు:-మిత్రబలాల కొత్త విజృంభణ అనగా రైను వీరాన గొప్ప యుద్ధం ఏక్షణమైనా ప్రారంభంకావచ్చు. ఉభయపక్షాలవారు అందుకు సేనలను సమాయత్తపరుస్తున్నారు. మిత్రదేశాల వారు కొత్త ఆకాశయోధుల దళాలు సిద్ధపరచి యుద్ధరంగంలో చేర్చియున్నారు. ఈ ఆకాశయోధుల దాడులను ప్రతిఘటించుటకు జర్మను సైన్యాధికారులు సర్వ ఏర్పాట్లు సిద్ధపరచియే యున్నారు.

దాదాపు ఒకలక్ష శత్రుసైనికుల నష్టం

ప్యారిస్, మార్చి 21: మోసెల్లే రైన్ నదుల మధ్య మూడో మిత్రసేన జయప్రదముగా దాడులు కొనసాగించుటవల్ల దాదాపు ఒకలక్ష జర్మన్ సైనికులు నష్టమై యుండురు. వారిలో సుమారు 75 వేల మంది ఖైదీలుగా చిక్కినారు.

రు 5000 కు మించిన వ్యవసాయాదాయంపై పన్ను

మద్రాసు ప్రభుత్వంవారి కొత్తబిల్లు వివరాలు

చెన్నపురి, మార్చి 21: చెన్నరాష్ట్రంలో వ్యవసాయ యాదాయం రూ. 5000, అంతకుమించివచ్చేవారందరిపై వ్యవసాయాదాయపు పన్ను విధింప తలెయజేస్తూ పోర్టుసెంట్ జార్జి గెజెటులో మద్రాసు ప్రభుత్వంవారొక బిల్లును ప్రకటించారు. పన్నురేట్లు చట్టంలో ఉండవనీ ఏటేటా ప్రకటించే ఆర్థికపు బిల్లులో వాటిని ప్రకటిస్తామనీ, ప్రభుత్వప్రకటన చెబులోంది. ఈసాలుకు ప్రకటించిన బిల్లులో రు 5,000 లు, ఆపైనవచ్చే ఆదాయాలపై పన్నురేట్లు వెల్లడించారు.

ఈ బిలుపై ప్రజలు మే 21 వ తేదీదాకా అభిప్రాయాలు, సూచనలు ప్రభుత్వానికి పంపుకోవచ్చు. ప్రజాభిప్రాయాన్ని తెలుసుకోవటానికిగాను ఈ బిల్లును గెజెటులో ప్రకటించారు.

చాలాకాలంగా ప్రభుత్వంవారి ఆలోచనయాన్నిగూర్చి ఆలోచిస్తున్నారు.

1938 లో కాంగ్రెసు ప్రభుత్వంవారి విషయాన్ని ఎత్తుపన్నారు గాని, ఏ నిర్ణయం చెయ్యక ముందే ఉద్యోగాలు చాలించుకున్నారు. అనంతరం ప్రభుత్వమువారి సంగతి ఆలోచించి, అల్లాంటి పన్ను వెయ్యటం న్యాయమేనని ఎంచారు. పునర్నిర్మాణ కార్యాలను అమలు పరచటానికి అధికాదాయానికి గూడా అవసరమని ఈ పన్ను వేస్తున్నారు.

ఇల్లాంటి పన్ను ఆస్సాం, బీహారు రాష్ట్రాలు, తిరువాంకూరు సంస్థానంలోనూ ఉంది. బెంగాల్ ప్రభుత్వంవారు గూడా ఈ సందర్భంలో ఒక బిల్లు ప్రకటించారు.

సాలీనా వ్యవసాయ భూములపై రూ 5,000 లోపు ఆదాయం వచ్చేవారికి ఈ పన్ను వర్తించదు. దూర వేలూ, అంతకు మించి ఆదాయం వచ్చేవారికే ఈ

(3 వ పేజీ చూడుడు)

ప్రతిష్టంభనా పరిష్కారమే ప్రయాణంలోని ముఖ్యోద్దేశం

["ఆంధ్రపత్రిక" విలేఖరి]

న్యూఢిల్లీ, మార్చి 21: ప్రధానమైన రాజకీయ సమస్య విషయమై రాయబారం వహించడానికి వేవెల్ ప్రభువుపునతి సమేతంగా విమానంలో లండనుకు ప్రయాణమై వెళ్లాడు. భారత రాజకీయ ప్రతిష్టంభణ పరిష్కారం విషయమై వేవెల్‌ప్రభువు ఎంత అదుర్దాపడుతున్నదీ, క్రమేపీ జరుగుతున్న కాంగ్రెసు నాయకుల విడుదలనుబట్టీ, సరిహద్దురాష్ట్రంలో ఏర్పడిన కాంగ్రెసు మంత్రి వర్గాన్నిబట్టీ, తర్వాత జరిగిన ఖాన్‌అబ్దుల్ గఫర్‌ఖాన్‌గారి విడుదలనుబట్టీ బోధపడుతున్నది.

వైస్రాయి వేవెల్ ప్రతిష్టంభన పరిష్కారాన్ని ఏవిధంగా సాధిస్తాడనే ప్రశ్న రావచ్చు. భూలాభాయి దేశాయిగారు ఇదివరకే ఒక పద్ధతి సూచించివున్నారు. ఇది తాత్కాలిక ప్రయోజనం గల పద్ధతే అయినప్పటికీ ఆలోచింప తగినదే. ఇకపోతే క్రిప్సు ప్రతిపాదనలు వుండనే వున్నవి, ఇది పరిష్కారానికి మరొక పద్ధతి.

ముస్లింలీగు అధ్యక్షుడు జనాబ్ జిన్నాగారు ఇటీవల ఢిల్లీవచ్చి నప్పటికీ అస్వస్థులై వున్నందుకల్ల, వైస్రాయి వేవెల్ ఆయనతో సంప్రతించడానికి వీల్లేకపోయింది. ఐనప్పటికీ, రాజప్రతినిధి, జిన్నాగారిని 1944 నవంబరు మాసంలో కలుసుకునే వున్నారు. అప్పుడు జిన్నాగారు ముస్లింలీగు దృక్పథాన్ని వేవెల్ ప్రభువుకు సమగ్రంగా తెలియజేశారు. కాంగ్రెసుతో సమానమైన, గౌరవ ప్రదమైన మరతులపై పరిపాలనా బాధ్యతను అంగీకరించడానికి ముస్లింలీగు సర్వదా సంసిద్ధమై వున్నట్లు వింటూనే వున్నాము.

1940 లో లిన్లిత్‌గో ప్రభువుకు తాత్కాలిక కేంద్ర ప్రభుత్వం విషయమై ముస్లింలీగు ఏ ప్రతిపాదనలు చేసిందో, వాటినీ ఆధారంగా పెట్టుకొని భూలాభాయి దేశాయిగారు కొత్త ప్రతిపాదనను తయారు చేసినట్లు తెలుస్తున్నది.

ముస్లిములీగు ఆ నాడు లిన్‌లిత్‌గో ప్రభువుకు అందజేసిన ప్రతిపాదన ఇప్పటికీ నిలిచేవున్నది. కాంగ్రెసు, లీగుల ఒడంబడిక ఫలప్రదం కావాలంటే, అది ఇద్దరు వ్యక్తుల మధ్యగాక, రెండు సంస్థల మధ్య జరగడం అవసరమని వాదిస్తున్నారు. కేంద్రంలో కాంగ్రెసు లీగుల కలయికతో మిశ్రమ మంత్రివర్గాన్ని ఏర్పాటు చేయడానికి భూలాభాయి దేశాయిగారు తమ ప్రతిపాదనలను కాంగ్రెసు ఆమోదించేటట్లు చేయవలసి వున్నది.

భారత రాజకీయ ప్రతిష్టంభన వేవెల్ ప్రభువు మరొక దృక్పథంనుంచికూడా పరిష్కరించడానికి ప్రయత్నించవచ్చునని ఇక్కడి రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు. పద్ధెనిమిది మాసాల పాటు భారతదేశ పరిపాలనా భారం వహించిన ఫలితంగా వేవెల్ ప్రభువు తనకే తానే ఒక పరిష్కార మార్గాన్ని ఆలోచించి వుండవచ్చునని వీరి ఉద్దేశం. ఇప్పటివరకు ఆయన జరిపిన వివిధ రాయబారాల ఫలితంగా బ్రిటిషు ప్రభుత్వంతో స్వయంగా సంప్రతించవలసిన అగత్యం ఏర్పడి వుంటుంది. ఇవన్నీ ఇలావుండగా, ఏప్రిల్ 4-వ తేదీన లండనులో అధినివేశ రాజ్యాల సమావేశం జరుగబోతున్నది; శాన్‌ఫ్రాన్సిస్కో మహాసభ ప్రారంభం ఏప్రిల్ 25వ తేదీన. వీటన్నిటి వల్ల వేవెల్ ప్రభువు సర్వరంగా ఏదో ఒక చర్య తీసుకోవలసిన అవసరం ఏర్పడి వుండాలి. ఇటీవల జరిగిన కౌన్సిళ్లు, రాజ్యాల సమావేశానికి వెళ్లి సర్ ముహమ్మద్ జఫ్రుల్లాఖాన్‌గారు వివరించిన విధానాన్ని లండనులో చాలామంది బలపరచారు. ఇది ఇలా ఉండగా, శాన్‌ఫ్రాన్సిస్కో సమావేశం ప్రారంభంగాక పూర్వమే, బ్రిటిషు ప్రభుత్వం భారతదేశ స్వతంత్రాధికారం హోదాను నిర్వచిస్తు ఒక ప్రకటన చేయబోతున్నదని నేను లోగడ తెలియజేసివున్నాను. స్వతంత్రాధికార రాజ్యమేనని ప్రకటించినప్పటికీ, భారతదేశ నిజసమస్యను అప్రధానంగా తోసివేయడానికి అంతర్జాతీయ న్యాయశాస్త్రంలో అనేక అవకాశాలు లేకపోలేదు. ఐనప్పటికీ, చేయదలచుకున్నదేదో మనస్ఫూర్తిగానే చేద్దామనీ, కాంగ్రెసు లీగుల మధ్య రాజీ కుదార్చాలనీ ప్రతిష్టంభనను పరిష్కరించి దేశాన్ని సంతృప్తిపరుద్దామనే ఉద్దేశం బ్రిటిషు ప్రభుత్వానికి వున్నట్లు కనిపిస్తున్నది. లండనుకు వేవెల్ ప్రభువు ప్రయాణాన్ని ఈ దృక్పథంనుంచి చూడవలసి వుంటుంది. కేంద్రంలో తాత్కాలిక ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయడమూ, 93-వ సెక్షనుకింద గవర్నర్ల పాలన జరుగుతున్న రాష్ట్రాలలో రాజ్యాంగ బద్ధమైన ప్రభుత్వాలను ఏర్పాటుచేయడమూ వేవెల్ లక్ష్యమై వుండాలి. వైట్‌హాల్‌తో సమాలోచనలు పూర్తికాగానే వేవెల్ ప్రభువు ఇండియాకు తిరిగివస్తాడని తెలుస్తున్నది.

న్యూఢిల్లీ, మార్చి 21: స్టర్లింగ్ నిల్వల పరిష్కారం విషయమై బ్రిటిషు ప్రభుత్వంతో చర్చించడానికి తగిన అదను రాగానే ఇండియా ప్రభుత్వం ఒక రాయబార వర్గాన్ని పంపుతుందని స్టేట్ కౌన్సిలులో ఈ రోజు ఆర్థికశాఖ కార్యదర్శి సర్ సిరిల్ జోన్స్ తెలియజేశాడు.

భారతదేశంలో పారిశ్రామిక పునర్నిర్మాణం నిమిత్తం అమెరికావద్ద ఇండియా అప్పు తీసుకుంటుందా అని ప్రశ్నించగా అల్లాంటిదేం జరగదని కూడా తెలియజేశాడు.

దీర్ఘకాలపు దగ్గులు త్వరగా నివారణయైనవి



బాధకరమైనదగ్గు, గొంతునందుమంట, నొప్పి కలిగించును. శ్వాసనాళములు వాచి అందు మూలమున తీవ్రమయిన ప్రమాదములుకూడ కలుగుటకు అవకాశ మేర్పడుచున్నది. గనుక అట్టిబాధ కన్పించినవెంటనే విషమనివారక మగు పెప్సు ఆఘ్రాణగుళికలను సేవింపుడు.

పెప్సుబిళ్ల నోటిలో కరిగినప్పుడు ఘాటు కలిగిన ఆవిరి బయలుదేరి ఊపిరితిత్తులలోనికి ప్రవేశించుచున్నది. గొంతులోని అంటు బాధ్యతను కలిగించేక్రిములను పెప్సు సంహరించును. వాటిని సేవించుటవలన రొమ్ము నొప్పి, దగ్గు, పడిసెము హరించును.

పెప్సులోని విలువైన సారము భద్రముగా నుండుటకు, పెప్సుబిళ్లలను గ్లాసుసీసాలలో ప్యాకింగుచేసి మైనముతో సీలు చేయబడినవి. ప్రతి ప్యాకేజీలో ఒక విరణ సూచ్యియున్ను, వాడేవిధము ముఖ్యమయిన భాషలలో ముద్రించిన సమాచారములు వుండబడును

ఏజంట్లు:—మెస్సర్స్ దాదా అండ్ కో., పి. టి., మద్రాసు.

ఎల్లప్పుడు పెప్సునే సేవింపుడు.

PEPS

నివారకమైన ఆఘ్రాణగుళికలు

ప్రకటన

బ్రిందుమూలముగా తెలియజేయున దేమనగా, 7-2-45 తేదీన తిరుపతి సేల్సుటాక్సు ఆఫీసుకుపద్ద 1943 44 సం॥ పట్లు వగైరా ధాన్యములయొక్క నోటు, పట్లు, బిల్లు పుస్తకములను తనిఖీ చూచించి ఆ రాత్రి 8 ఘంటలకు పాకాలకు వచ్చి మంగళంపేటకు అర్జంటుగా పంచాయితీకి పొయ్యే అవసరములో సదరు పుస్తకములను మరచి రైలులో విడచిపోతిని. ఈ విషయమును గూర్చి పోలీసువారికిని కంప్లయింటు చేసియున్నాను. సదరు లెక్కపుస్తకములను నాదగ్గర తెచ్చియిచ్చువారికి రు 50 బహుమానము యివ్వబడును.

చొప్పా వెంకట్రామానాయుడు మండి, పాకాల.

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే

ధనియాల సప్లయి

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వేకు 1945 మే మొదలు జూలైవరకు మూడునెలలు ధనియాలు సప్లయిచేయుటకు సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి.

కావలసిన మొత్తము ధనియాలు సుమారు 5,463 యింపీరియల్ మణుగులు. సదరు మొత్తము పైన తెలిపిన మూడుమాసములలో మాసము 1-కి 1,821 ఇంపీరియల్ మణుగులు వంతున సమానముగా సప్లయిచేయవలెను.

గుంటూరు, కడప డిస్ట్రిక్టులనుండి మాత్రమే ధనియాలు సప్లయిచేయబడి దిగువ తెలిపినవిధముగా నుండవలెను.

(a) అవి యీసంవత్సరము పంటవి కావలెను. మంచి వాసన కలిగివుండవలెను. వాటిలో పుల్లలు, కలితీలు రాళ్లు వగైరాలు వుండగూడదు. ధనియాలుకంటె యితరసరుకు తూకములో ½% కంటె యెక్కువ వుండగూడదు.

(b) అవి బాగా ఎండబెట్టవలెను. వాటిని తరువాత మట్టమధ్యాహ్నపు టెండలో 4 గంటలు యెండబెట్టినపుడు తూకములో యేమాత్రం తగ్గగూడదు.

(c) మెత్తగాను, ముక్కిగాను, బూజు పట్టినవిగాను వుండగూడదు.

(d) పుచ్చిపోయినవిగాని, చెడిపోయినవిగాని వుండగూడదు. అట్టి నాణ్యతగల ధాన్యము తూకములో ½% కంటె యెక్కువ వుండగూడదు.

(e) గింజ నిండుగా వుండవలెను. క్రొత్తదనము కలిగిన రంగులో వుండవలెను. పగిలినగింజలు తూకములో 2% కంటె ఎక్కువ వుండగూడదు.

(f) ఒక మద్రాసుపడికి తూకము 1 పౌ॥ 6 ఔ॥లు.

రైల్వే స్టాకు డిపో (రాయపురం, బెజవాడ)కు ఉచితముగా తెలిపిరిచేయుటట్లు ఒక్కొక నికరం యింపీరియల్ మణుగుకు, అమ్మకముపన్ను, గోనెలఖరీదు చేర్చి మూడు నెలలకున్ను, ఒకేరేటు తెలియపరచవలెను.

సప్లయిచేయబడు ధనియాల మచ్చు 1 పౌ॥నకు తక్కువకాకుండ, టెండరు ముగింపుతేదీకి ముందుగా దిగువ పంతకము చేసినవారికి చేరునట్లు పంపుకొనవలెను. 1945 ఏప్రిల్ 8-వ తేదీకి మ॥ 8 గం॥లకు టెండరు ముగింపబడును.

మద్రాసు, పార్కుటౌను, ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే సేమూస్టర్ అండ్ క్యాషియర్ వద్ద ధరావతు మొత్తము రు 250/- లు చెల్లించి సదరు చలానా రసీదును టెండరుతో జతపరిచి పంపవలెను. ఆ ధరావతు సొమ్ము తిరిగి వాపసుచేయబడును.

గెలుపొందిన టెండరుదారు, కంట్రాక్టు సక్రమముగా నెరవేర్చుటకుగాను రు 1000/- లు సెక్యూరిటీ డిపాజిటు కట్టవలెను. దీనికి వడ్డీలేదు.

ప్రత్యేకముగా టెండరుఫారములు దీనికి నిర్ణయింపలేదు. టెండరుదారులు తమ టెండర్లను మామూలు జాబులలో పంపుకొనవచ్చును.

తక్కువ టెండరుగాని, మరియే టెండరునుగాని అంగీకరింపవలసిన బాధ్యత కంపెనీవారికి లేదు. అవసరమైనచో కంట్రాక్టులో కొంతభాగమే యిచ్చుటకు రైల్వేవారికి అధికారము కలదు.

Park Town, Madras. 21—3—45. | Dy. General Manager. (W. P.)



ప్రకటన

చిలకలూరిపేటలో మా ఆంధ్ర దిన, వచిక్రవార, భారతి పత్రికలను వారి స్వంత బాధ్యతపై అమ్ముటకు శ్రీ యిర్రి రామనయ్యగారిని మా న్యూస్ వెండరుగా ది 20-3-1945 నుండి నియమించినాము. మేనేజరు.

గంటలపంచాంగం

పార్థివ సం॥ అధిక చైత్ర శు॥ దశమి 1945 సం॥ మార్చి 23 శుక్రవారం

శు॥ దశమి సా 5 15 పుష్య తె 6-34 వర్జ్యం ప 2-0 మొ 3-39 వరకు.

శు॥ ఏకాదశి మార్చి 24 శనివారం

శు॥ ఏ సా 5-36 ఆశ్లేష పూర్తి వర్జ్యం రా 8-4 మొ 9-45 వరకు.

ఆంధ్రపత్రిక

పార్థివ సం॥ అధికచైత్ర శు॥ దశమి శుక్రవారము

వ్యవసాయాదాయ పన్ను

వ్యవసాయ రాబడిమీద పన్ను విధించడం విషయమై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలమధ్య సంప్రతింపులు జరుగుతూ ఉన్నవని మొట్ట మొదటగా గత సంవత్సరము మేము ప్రకటించిన ప్పుడు మద్రాసు ప్రభుత్వాధికారులు, తాము ఇట్టి పన్ను విధింపుకు తమ సముఖతను, అసంసిద్ధతను కేంద్ర ప్రభుత్వమునకు తెలియచేసినామని చెప్పియుండిరి. కాని 1945-46 బడ్జెటు అంచనాల నివేదికలో ఈ పన్నును విధింప సంకల్పించియున్నట్లు సూచింపబడినది. ఈ కొత్తపన్ను ఫలితంగా రానగు ఆదాయమును ఈ అంచనాలలో లెక్కకట్టనందువల్ల, ఇంత తొందరపాటుగా, ఇందుకు సంబంధించిన శాసనమును తయారు చేసెదరని తలంచలేదు. మొన్నటి దినము తెలిపినట్లు అసలు భూమిశిస్తు విధానమే పూర్తిగా సంస్కరింపబడి, ప్రస్తుత అసమానత్వం తొలగింపబడవలసియుండగా ప్రభుత్వంవారు రైతాంగంమీద ఈ అదనపు పన్నును విధించుట ఏ విధంగానూ సమర్థనీయం గాదు. యుద్ధానంతర అభివృద్ధిపథకములకు అవసరమైన ధనాన్ని సేకరించుటకు తామీపన్నును విధించుదున్నామని బిల్లు ఉద్దేశ్యములలో అధికారులు తెలిపియుండిరి. "అధికపన్నులు విధించి అభివృద్ధిపథకముల అమలు జరుపుటకు బదులు స్టర్లింగ్ నిలువలలో ఈ రాష్ట్రమునకు రాదగు మొత్తమును యుద్ధానంతర పథకములకు ప్రత్యేకించుట మంచిది" అని గత సంవత్సరం మద్రాసు బడ్జెటు పరిశీలనా సందర్భమున సూచించియుంటిమి.

ఈకొత్త పన్ను వల్ల పెద్ద ఆదాయం అయినా వచ్చే అవకాశము లేదు. ప్రభుత్వ అంచనాల ప్రకారమే 17 లక్షలకు 63 లక్షలకు మధ్యగా ఉంటుంది. ఈ స్వల్ప ఆదాయం కొరకు ఇంత తొందరపాటుగా ప్రాతిపదిక పరిహతమైన పన్నులవిధించు ప్రాచీన సాంప్రదాయాన్ని అనుసరించి, ఈ కొత్త పన్నును ఎందుకు విధింపదలచినారో తెలియుటలేదు.

ఈపన్నువల్ల కలిగే ఫలితం ఏ విధంగా పుచేకూడా ప్రభుత్వం గుర్తించినట్లు కన్పించదు.

"అయిదేజిల్లాకోసమని పోలాలు పంపిన్నారు. అయిదేజిల్లాగ్గితే పోలం ఫర పడిపోతుంది. భూమిపన్ను పూర్తిగా అప్పటి భూస్వామి మీదనే పడుతుంది."

"భూమిపన్ను మార్చితే సమపాళంగా భారం పంపిణీ చేయవలెననే ఉద్దేశించాలి. ఇందుకు అభ్యంతరం ఉండదు అయితే ఏదైనా పన్ను విశిష్టమని నిష్కర్షగా ఏర్పాటయినదని అనుకునేట్లయితే అది మామూలు పన్నుల లెక్కలోకిరాదు. అది పన్ను విధించే వస్తువుకు ఖర్చుదలగానే లెక్కకు వస్తుంది. మన్నిక ఉండి లాభం తీయగల సంపత్తికే ఇది వీలవుతుంది. భూమి విషయంలో ఇది మరీ కొట్టవచ్చినట్లు ఉంటుంది."

బుధవారంనాడు పత్రికా విలేఖరుల సమావేశములో జడ్జటు పిటిషన్లకు జవాబిస్తూ అడ్వయిజరు సర్ నార్మన్ స్ట్రాథీగారు ప్రస్తుత భూమిశిస్తు విధానమువల్ల ఆటు పేద రైతుమీదా, ఇటు ధనిక రైతుమీదా పన్ను భారం ఒకే విధముగా పడుతూవుందనీ, ఇది అధునిక పన్ను సిద్ధాంతాలకు విరుద్ధమనీ ఈ అసమానత్వాన్ని సరిచేయడమే వ్యవసాయ రాబడి పన్ను లక్ష్యంఅనీ నివేదించినారు. ఇందువల్ల పేద రైతుపన్ను భారం ఏమీ తగ్గదు. తన భారం తగ్గకపోయినా పొరుగువారిపై భారం హెచ్చిందిగదా అని సంతృప్తి చెందవలసిందని పేద రైతులకు స్ట్రాథీగారి సలహా కాబోలు.

ప్రస్తుత భూమిశిస్తు విధానము పూర్తిగా సంస్కరింపబడవలసి ఉన్నదని అందరూ అంగీకరించిన విషయం. ఎంతోకాలముగా రాజకీయవేత్తలేగాక ఆర్థిక శాస్త్రజ్ఞులున్నూ ఈ సంస్కరణను కోరుతూ ఉన్నారు. ప్రజాభీష్టమును నిర్లక్ష్యంచేసే, సంస్కరణ చేయకపోగా, ఈ కొత్త పన్నును విధింపబూనుట అడ్వయిజరుల ప్రభుత్వమునకే తగి ఉన్నది.

ఆదాయంపై పన్ను విధించవలసిందనే సూత్రంమీద అభిప్రాయభేదాలకు ఆస్కారం లేదు. పన్నుభారం సమానంగా పంపకం కావడానికి ఆదాయంపన్ను అవసరమే. కాని ఇలాంటి పన్నును విధించే విషయములో ప్రభుత్వం అనేక అంశములను ఆలోచించవలసి వున్నది. ఈ దేశములో వ్యవసాయము చాలా వెనుకబడివుంది. రైతాంగం విద్యావిహీనులై మామూలు దైనందిన వ్యవహారాలనే చక్కబెట్టుకోలేక ఇతరులపై ఆధారపడవలసి ఉంది. మామూలుగా ఆదాయవ్యయ లెక్కలను ఉంచే ఆచారము లేనే లేదు. ఈ స్థితిలో ప్రభుత్వంవారు తమ తాబేదారులు తయారు చేసిన లెక్కలనుబట్టి వ్యవసాయ, కుటుంబ ఖర్చులను నిశ్చయించి, నికరాదాయమును తేల్చి దానిపై పన్ను విధించిన ఎంతో అన్యాయము జరుగగలదు. ధాన్యసేకరణ విషయంలో ఖర్చులక్రింద ప్రభుత్వంవారు ఏర్పరచినది చాలదని రైతాంగము ఆందోళన చేయుచున్నది. రైతుల అవసరాలను, వారి సాగు ఖర్చులను, కుటుంబ ఖర్చులను అంచనాలేయడంలో ప్రభుత్వ అధికారులు విషయం తెలుసుకొని వ్యవహరించినట్లు కన్పించదు.

అయిదుమంది రూపాయిలకు పైబడి ఆదాయం వచ్చినవారు మాత్రమే ఈపన్ను చెల్లించవలసి వుంటుంది అనీ, నికరాదాయం తెల్పుటలో వ్యవసాయ ఖర్చులు భూమిశిస్తు, అప్పులపై వడ్డీ, జీవిత భీమా ప్రీమియములు, వగైరాలు మినహాయింపబడునని బిల్లులో తెలియచేయబడినది. కాని రైతు కుటుంబఖర్చులు, పొలాలపై మరమత్తులు మొదలైన పెట్టుబడి ఖర్చులు, క్రయవిక్రయాలు వల్ల కలిగే ఖర్చులు, వీటి మినహాయింపు విషయమై బిల్లులో ఏమీ చెప్పబడలేదు. ఏలాటి సవరణలతో అయినాసరే బిల్లును శాసనం చేయడంకంటె ప్రజాప్రతినిధి ప్రభుత్వములకు ఇలాంటి ప్రధాన సమస్యను వదలిపేయడం మంచిది.

ఈ పన్నును 1944-45 ఆదాయంమీద కూడా విధించడానికి ప్రభుత్వం నిశ్చయించుకొన్నట్లు కూడా ప్రకటింపబడినది. ఇదే జరిగితే రైతాంగం అధికారుల దయాదాక్షిణ్యాలపై, కరుణాకాఠిన్యాలపై ఎక్కువగా ఆధారపడవలసివుంటుంది. ప్రజలకు ముందుగా తెలిపి తగిన వ్యవధి ఇచ్చి జనాభిప్రాయమును తెలుసుకొని చేయవలసిన పనిని ఇంతబాధ్యతారహితంగా చేయ ప్రభుత్వం ఎందుకు నిశ్చయించుకొనినదో తెలియదు. అసలు అన్నింటికీ మించి వ్యవసాయానికి సంబంధించిన పన్నును విధించడంలో గమనించవలసిన ప్రధాన సూత్రాలనైనా ప్రభుత్వం పాటించియుండలేదు. భారాన్ని అందరిమీద సమానంగా పంచడానికి కొత్త పన్నులువిధించడంసాంప్రదాయం. ఏప్రభుత్వమైనాగమనించవలసిన ప్రధానసూత్రం. కాని మద్రాస్ ప్రభుత్వం తలపెట్టిన ఈ పన్నువల్ల అలాంటిదేమీ జరుగదు. "ఇది జయప్రదంగా అమలుజరిగితే ప్రస్తుత భూమిశిస్తు విధానం క్రమంగా తొలగి అస్థానంలో ఇది నిలువవచ్చును." అని సర్ స్ట్రాథీగారు చెప్పినారుకాని అంతటి ఆశ, విశ్వాసం అధికారేతరులకు ప్రస్తుత ప్రభుత్వపద్ధతులు, ధోరణి తెలిసినవారికి కలగటం కష్టం.

ఓడర్ నది యుద్ధం

రష్యన్ బలాలు సిద్ధంగా నున్నాయి

లండన్, మార్చి 21: రాయిటరు ప్రత్యేక విలేఖరి యిలా తెలుపుతున్నాడు. ఓడర్ నదీ తీరాన గొప్ప రేవు పట్నమైన స్టెటిన్ మీద ఆళుగు దెబ్బ కొట్టడానికి రష్యన్ బలాలు సమాయత్తమై ఓడర్ దాటేందుకుగాను యుద్ధం చేయ సిద్ధంగా నున్నాయి. ఆల్టుడామ్ ఆక్రమించుకున్న రష్యన్ బలాలు స్టెటిన్‌కు తూర్పుగా పమైళ్లదూరంలో నున్నవి. స్టెటిన్ రేవు రట్నం యిప్పటికే రష్యనులు స్వీకరించి నట్లే దబ్బలకు గురియగుచున్నది.

ఓడర్ పశ్చిమగట్టున ఉపసంహరించినట్లు తెలిపిన జర్మనులు ఆనదిలో నీటి గనులను నాటి తమ రక్షణలను బలపరుచుకోటానికి యత్నిస్తున్నారు. రష్యనులు స్టెటిన్‌కు ఎదురుగా ఓడర్ నది తూర్పు గట్టున ఆయత్తమగుచున్నారు.

తూర్పు ప్రష్యాలో కోనిగ్సబర్గుకు పైరుతిని హీలిగెన్‌బైల్ అనే జర్మనుల కడపటి స్థావరానికి 2, లేదా 3 మైళ్లలో మస్టామట్టి యుద్ధం జరుగుతోందని మాస్కోలోని రాయిటరు విలేఖరి తెలుపుతున్నాడు.

మార్షల్ వాసిలీ ఎస్కీగారు విశేష సైనికబలాలను ఆయత్తమునర్చి అక్కడ మిగిలియుండే జర్మన్ స్థావరాలపై బలముగా దెబ్బతీయటానికి సిద్ధమౌతున్నారు. ఈ తూర్పుప్రష్యారంగంలో చాలామంది శత్రుసైనికులు ఖైదీలుగా చిక్కుచున్నారు. యిక్కడ జర్మనుల చేతుల్లోగల స్థావరం 20 మైళ్లు నిడివి 10 మైళ్లు పొడవుకంటె ఎక్కువ ఉండదు.

జర్మన్ ప్రకటన

సోవియట్ యుద్ధరంగంలోను హంగరీలోను గొప్ప యుద్ధాలు సాగుచున్నాయని జర్మనులు తెలిపిన వార్తలమీద్ద మాస్కో యింకా మౌనంవాల్చియున్నది. సోవియట్ లోను హంగరీలోను రష్యనులు కొంతమేరం పురోగమించారని నేటి జర్మన్ ప్రకటన తెలుపుతోంది.

నవేల్ ప్రయాణం

మున్షీగారి వ్యాఖ్య

బొంబాయి, మార్చి 21: "భారతదేశ రాజకీయ ప్రతిష్టంభనా పరిష్కారాన్ని త్వరగా సాధించాలనే ఉద్దేశంతో వైస్రాయి లండను వెళ్లివున్నట్లయితే బ్రిటను, భారతదేశాల మన్నలకు ఆయన పాత్రకు శాశ్వతము", అని మున్షీగారు అసోసియేటెడ్ ప్రెస్ విలేఖరికి దర్శించగా తెలియజేశారు. ఇంకా ఇలాకూడా అన్నారు: "గడచిన కొన్నిరోజులలోనూ భారతదేశ రాజకీయ వాతావరణంలో కొంతమార్పు కన్పించింది. ఇండియా, బ్రిటనుల సంబంధాలలో సుముఖభావం ఏర్పడే అవకాశం కనిపించింది. కొంతవరకు నిరాశాభావం తొలగిపోయింది. జపానుపై సర్వతోముఖ దండయాత్ర సాగించబోతున్న ఈ సమయంలో భారతజాతి ఇవ్వదలచిన హృదయ పూర్వక సహకారాన్ని పొందలేక పోయినట్లయితే, బ్రిటనుకే ఎక్కువ నష్టము."

సర్ సెటల్‌వాడ్

సర్ చిమన్‌లాల్ సెటల్‌వాడ్‌గారు ఇలా తెలియజేస్తున్నారు: "వేవెల్ ప్రభువు లండన్ ప్రయాణ వార్త విని అందరూ హర్షిస్తున్నారు. భారత సమస్యా పరిష్కారం విషయమై వైట్‌హాల్ త్రికరణ శుద్ధిగా శ్రద్ధవహిస్తున్నదనే ఆశ రేకెత్తడమే ఈ హర్షానికి కారణం. భారత రాజకీయ సమస్యా పరిష్కారం ఒక్క భారతదేశానికే గాక, కామన్వెల్తు అంతటికీ అతిప్రధానమైనది; అత్యావసరముగా జరగవలసింది కూడా. సంతృప్తికరమైన పరిష్కారం త్వరలో చేకూరవచ్చునని అందరూ ఆశిస్తున్నారు కాంగ్రెసు, లీగులు కూడా తమ అతివాద ధోరణిని కొంత రాజీపడతవని ఆశ."

వైట్ ఆనరబుల్ జయకర్

జయకర్‌గారు ఇలా తెలియజేస్తున్నారు. "వేవెల్ ప్రభువు లండను ప్రయాణ వార్త నిజంగా శుభవార్తే. ప్రతిష్టంభన పరిష్కరించాలనే ఎట్టకేలకు బ్రిటిషు ప్రభుత్వం తలపెట్టిందన్నమాట."

బ్రిటిషుపత్రికల వైఖరి

వైస్రాయి వేవెల్ ప్రభువు విహారంలో లండనుకు ప్రయాణమైనాడనే వార్త తెలియగానే, లండనులో ఉదయం వెలువడిన పత్రికలు రకరకాల భావాలను ప్రకటించినవి.

"ప్రజాప్రతినిధులనుకూడాచేర్చి భారతదేశంలో క్రొత్తప్రభుత్వం ఏర్పాటుచేసే విషయమై వేవెల్ ప్రభువు బ్రిటిషుమంత్రివర్గంతో చర్చించడానికి వస్తున్నట్లు తెలుస్తున్నది." అని కన్సర్వేటివ్ 'డెయిలీ టెలిగ్రాఫ్' వ్రాస్తున్నది.

'వైస్రాయి రాకఫలితంగా భారతదేశ రాజకీయ అభిప్రాయాలను తొలగించడం, స్వపరిపాలనను ఏర్పాటు చేయడం జరగవచ్చునని ఊహించడ మవుతున్నది ఇదమిత్థమని ప్రతిపాదన లేవీలేకపోయినప్పటికీ వేవెల్ ప్రభువు ఏవో ప్రధానమైన సూచనలు చేయబోతున్నట్లు తెలుస్తున్నది." అని "డెయిలీ ఎక్స్‌ప్రెస్" పత్రిక వ్రాస్తున్నది.

"భారతదేశ రాజకీయసమస్యనుగురించి పునరాలోచించ వలసిన సమయం వచ్చిందని బ్రిటిషు ప్రభుత్వంనిర్ణయించుకున్నది" అని లిబరలు పక్ష పత్రిక "న్యూస్ క్రానికలు" వ్యాఖ్య.

శ్రీ విజయలక్ష్మి

న్యూయార్క్, మార్చి 21: ఇక్కడున్న శ్రీమతి విజయలక్ష్మి ఇలా తెలిపింది: ఇలా భారతరాజకీయాలు చర్చించేందుకని వైస్రాయి లండన్ పోవటానికి ఇదే ప్రారంభంకాదు. ఈ రాకపోకల వల్ల భారతప్రజాభీష్టమైన స్వరాజ్యం లభించేట్టు ఉంటే సరే, లేకపోతే వీటి గొడవ మాకు పట్టదు.

గ్రీన్ వుడ్

కామన్సుసభ ప్రతిపక్షనాయకుడు ఆర్థర్ గ్రీన్‌వుడ్ ఇలా చెప్పాడు: వేవెల్ వచ్చినపుడు రాజకీయవిషయం మళ్లీ చర్చిస్తారనేది బాగా వుంది. పార్లమెంటులోను దేశంలోను ఇదంతా హర్షిస్తారు. భారతీయసమస్యను ఇక్కడి ఎందరెందరో ఆత్రంగా అవగతం చేసుకుంటున్నారు. ఈ మధ్య గోచరిస్తూ వచ్చిన లక్షణాలు చూస్తే కొంతమేరకు కనిపించేట్లున్నది. శీఘ్రమే పరిష్కారం కావలెనని కోరిక మిక్కుటంగా ఉంది. వేవెల్ మంత్రివాల్లో దూరప్రాన్య యుద్ధవిర్యాహమే కాక భారతరాజకీయాలు కూడా చర్చిస్తారనేది సమ్మతమైన సంగతి.

కాథ్లిక్

లండను భారతజాలీయసభ్యుల్లో ఉపన్యసించే ప్రొఫెసర్ జార్జి కాథ్లిన్ ఇలా తెలిపాడు: వేవెల్ రాకతో సందర్భం మారిపోకుండ దయకుంటున్నాను. ఇప్పటికి ప్రతిష్టంభనపోయి ఏమైనా కూడిరావాలి. వేవెల్‌కి ఔదార్యఖ్యాతి ఉంది. ఆయన వస్తున్నాడంటేనే ఆశాజనకంగా ఉంది.

వ్యవసాయం పన్ను

(1-వ పేజీతరువాయి)

పన్ను వర్తిస్తుంది. పన్ను చెల్లించటానికి ఈ ఆదాయం ఏ విధంగా లెక్క జాస్తా అంటే - వ్యవసాయపు ఖర్చులు, అప్పులు, రసీదులు, కౌలు, మత్తాలు ఇవన్నీ పోను మిగిలే మొత్తంపైనే. ఒక వేళ భూమి తనఖాపెట్టిగా అప్పు అంటి లావాదేవీ లున్నా, ఆ వడ్డీకి ఈ పన్ను వర్తించదు.

భర్తగాని, భార్యగాని భీమాచేసినపందగ్భాలలోనూ, సమష్టి కుటుంబాలైనట్లయితే ఏ పురుషుడైనా భీమాచేసినప్పుడున్నూ మొత్తం ఆదాయంలో ఆరోవంతుదాకా ప్రీమియంకింద చెల్లించబడిన మొత్తాలకు పన్ను వర్తించదు.

పన్ను విధింపు, వసూళ్లు ఇన్‌కంటాక్సు అక్టు పద్ధతుల ననుసరించే జరుగుతాయి. లాపాయింటు ఉన్న వాటిల్లో హైకోర్టుకు ప్రివీకౌన్సిల్లకు అప్పీళ్ళు చేసుకొనే ఏర్పాటు గూడా ఉంది.

బిల్లు విపరాలు

బిల్లులో 63 సెక్షనులూ 8 అధ్యాయాలు ఉన్నాయి. చెన్నరాష్ట్రి మంత్రికి వర్తిస్తుంది. చట్టమయ్యాక, నిర్ణయించిన తేదీలనుంచీ అమలులోకి వస్తుంది.

వ్యవసాయాదాయం అనగా ఏమిటో ఈ విధంగా నిర్వచించారు.

(1) మదరాసు రాజధానిలో ఉన్నటువంటివీన్నీ, పన్నుకు శిస్తుగాని సెస్సుగాని చెల్లించుచున్నటువంటివీన్నీ, భూముల మీద వచ్చేటటువంటి ఆదాయం (2) అట్టి ఆదాయం ఈక్రింది రూపములుగా నుండవచ్చును. (1) వ్యవసాయం చేయుటవల్లగాని (2) రైతులవల్ల మత్తాలు పుచ్చుకోవటం వల్లగాని (3) వసూలు పరుచుకోవలసిన పంట పరకుల అమ్మకం వల్లగాని వచ్చిన అయివజు. (4) రైతులకు అద్దెకిచ్చిన భవనములవల్ల వచ్చినటువంటిఅయివజు! (అద్దెకిచ్చిన ఇల్లు రైతుభూమికి సమీపంలో ఉండాలి), అది నివాసగృహం కావచ్చు; లేదా గిడ్డంగిగావచ్చు. ఇతరమయిన ఒక ప్రత్యేక కట్టడంగా ఉండవచ్చు.

రబ్బరు పండించేవారికి కేంద్రప్రభుత్వవారు ద్రవ్య సహాయంచేస్తే అట్టిమొత్తం వ్యవసాయాదాయంలో చేర్చబడదు. ఈ అక్టు ప్రకారంగా ఈరాజధానిలోచేరి ఉన్నటువంటి ఆసామీ తాలూకు యావద్విస్తీర్ణమైన భూముల వల్ల అతనికి లభించిన మొత్తం ఆదాయమే, వెరశి వ్యవసాయపు ఆదాయంగా పరిగణింపబడును.

నిబంధనలు

మద్రాసు ఆర్థిక చట్టాన్ని అనుసరించి, క్రిందటేడు వచ్చిన ఆదాయాన్ని బట్టి ఆసామీకు పన్నురేటు నిర్ణయిస్తారు. ఈపన్ను చెన్నరాష్ట్రములోని వ్యక్తులకు చెందుటగాని స్థానిక ప్రభుత్వానికి వర్తించదు. పోయినసంవత్సరం పంటవల్ల యారవేలు వచ్చిన ప్రతి ఆసామిపైన పన్నువేయబడుతుంది.

మినహాయింపులు

ధర్మాదాయాలకు సంబంధించిన భూముల తాలూకు వ్యవసాయాదాయాలకు పన్ను ఉండదు. ఆ భూములలో కొంతగాని, పూర్తిగాగాని ధర్మాదాయాలకు చేరియుండ వచ్చును. ఈ ధర్మాదాయంయొక్క లాభమును పొందే టటువంటి వానికి ముసల్మాన్ వాక్ఫచట్టం ప్రకారం సదరు ధర్మాదాయంలోని ఎంతభాగం లభించుచున్నదో, అనింతంనకే వానిపన్ను వసూలు చేయబడును. అయితే, పన్ను ట్రస్టుపనుచేసే పట్టుకొనబడును ధర్మాదాయమునగా బీదలకు వైద్య, విద్య, మున్నగు సహాయములు కావచ్చును.

తేయాకు తోటలవిషయంలో అమ్మకమునకు తయారైనటువంటి తేయాకుపల్లవచ్చే అయివజు నికరాదాయమున లెక్కకడతారు.

జాయింటు కుటుంబాలు

జాయింటు హిందూ కుటుంబముయొక్క వ్యవసాయాదాయము ఒక్క వ్యక్తికి సంబంధించిన ఆదాయముగా పరిగణించి పన్నువేస్తారు. కొంతమంది సోదరులు కలసి జాయింటు హిందూ కుటుంబంగా ఉన్నపుడు మద్రాసు ఆర్థిక చట్టములో చెప్పబడిన రేటు ప్రకారంగా ఒక్కొక్క సోదరునివాటా నిర్ణయించి దాన్ని బట్టి పన్నువేస్తారు. సోదరులు పంచుకున్నట్లయితే ఒక్కొక్కరికి నుత్తు అయివజులో ఎంతభాగం వస్తుందో ఆభాగమే ఆసోదరుని వాటాకు వచ్చిన అయివజుగా లెక్కకడతారు. జాయింటు కుటుంబంలో చేరి ఉన్న స్త్రీ ధనమునకు సంబంధించిన భూముల ఆదాయానికి పన్ను వర్తించును.

ధర్మము

ఎవరికైనా, తమ స్వంత అనుభవానికిగాని లేదా ఇతరుల ధర్మముకయి నిమిత్తమని ఉద్దేశింపబడిన భూమి కొంత అతని స్వాధీనంలో ఉంటే, అట్టి భూమి వల్ల వచ్చే యావత్తు ఆదాయానికి అతనే అనుభవదారుడైనట్లుగా ఆదాయపుపన్ను వల్లించాలి. కాని ఆఅయివజులో ఎవరికైనా కొంతవిధిగా ధర్మం చెయ్యవలసి ఉంటే, ఆమేరకు మత్తాలకి దామాషాయగా ఆయన పన్ను మినహాయించి మిగిలిన మొత్తానికే పన్ను వేయాలి.

రాష్ట్రేతరులు

ఇతర రాష్ట్రాలలో నివసించే ఆసాములకు ఈరాజధానిలో భూములుంటే ఇక్కడ వారితాలూకు ఏజెంట్లుగా పని చేయుచున్న వారివద్దనుండి సదరుభూముల ఆదాయంపై పన్ను వసూలుచేస్తారు.

కోర్టు ఆఫ్ వార్డు భూములు

కోర్టు ఆఫ్ వార్డ్సు క్రిందగాని, ఆఫీషియల్ రిసీవరు క్రిందగాని ఉన్నటువంటి వ్యవసాయ భూములకు సంబంధించిన పన్ను సదరు అధికారులవద్దనుంచి వసూలు చేస్తారు. ఒక ఆసామి తాలూకు కొంత ఆస్తి మాత్రమే కోర్టు ఆఫ్ వార్డ్సు లేదా రిసీవరుయొక్క అధికారంకింద ఉన్న ఎడలనూ మిగిలిన ఆస్తి సదరు ఆసామియొక్క స్వంత అధికారంకింద ఉన్న ఎడలనూ సదరు ఆసామియొక్క యావదాస్తిమీద వచ్చే అయివజుకు పన్ను విధించబడును. కాని ఆ పన్నులో కోర్టు ఆఫ్ వార్డ్సు లేదా రిసీవరు ఎంత భాగం చెల్లించవలెనో ఆ సామి స్వయంగ ఎంత చెల్లించాలో, ఆస్తి విభజన దామాషా రేటును బట్టి నిర్ణయిస్తారు.

పన్నురేట్లు

మార్చి 20 వ తేదీ గెజెటులో ఈబిల్లు ప్రకటించామంటూ మద్రాసు ప్రభుత్వంవారు ఈసాలుకు ఈవిధంగా స్లాబ్‌రేటు ప్రకటించారు. హిందూ అవిభక్త కుటుంబంలో (బి) (సి) పేరాలు మినహాయించి ప్రతివారికీ— (1) మొత్తం వ్యవసాయాదాయంలో మొదటి రూ 1,500 లకు పన్నులేదు. (2) ఆపై రూ 3,500 లపైన రూ 1 కి 9 పైసల చొ॥న (3) ఆపైన రూ 5,000 లపైన రూ 1 కి ఒక అణా చొ॥న (4) వ్యవసాయాదాయంలో ఆపై రూ 5,000 లపైనా రూ 1 కి 0-1-6 చొ॥న (5) ఆపై రూ 5,000 లపైన రూ 1 కి 0-2-0 చొ॥న (6) ఆపైన ఆదాయంపై రూ 1 కి 0-2-6 చొ॥న.

(బి) హిందూ అవిభక్త కుటుంబాలో సోదరులూ, సోదరుల పుత్రుల విషయంలో. (1) రూ 3,500 లకు మించకపోతే రూ 1 కి నాల్గుపైసలు (2) రూ 3,500 పైన రూ 6 వేల లోపునా రూ 1 కి 7 పైసలు (3) రూ 6,000 మించినట్లయితే వ్యక్తి ఆదాయంపై సగటు రేటుప్రకారం.

(సి) కంపెనీలైతే వ్యవసాయాదాయం మొత్తంపైన రూ 1 కి రెండణాల చొ॥న.

పోలవరం ప్రాజెక్టు

మద్రాస్, మార్చి 21: గోదావరి నదిమీద పోలవరం ప్రాంతాన కట్టదలచిన రిజర్వాయరు ఒక ప్లాన్ ప్రకారం కట్టితే భద్రాచలం పట్టణం యావత్తూ నీటిమయమౌతుంది. కనుక ఈ ప్లాన్ ప్రకారం ప్రాజెక్టు నిర్మాణం చేస్తే ఏయే ఫలితాలు కలిగేదీ ప్రజల్లో ప్రకటన చేసి ప్రజాభిప్రాయం తెలుసుకోవలసిందని మద్రాసు ప్రభుత్వంవారు ఉభయగోదావరుల కలెక్టరులకు వ్రాశారు. ఉభయ గోదావరుల ప్రజలకే కాక ఈ పుణ్యక్షేత్రం నైజాం రాజ్యవాసులకున్నూ తీర్థయాత్రకు మద్రాస్ ప్రభుత్వం వారు నైజాం ప్రభుత్వంవారిని కూడా ఇలాగే కోరినారు.

ఈ ప్లానువల్ల ఈయీ మార్పులు సంభవిస్తవి.

1. హాస్పిటలు కాంపౌండు, జూనియర్ స్కూళ్ల ఇన్‌స్పెక్టరు ఆఫీసు కాంపౌండు మినహాగా భద్రాచలం పట్టణమంతా నీటిమయం అవుతుంది. పడమర పక్క నదివేపుగా మార్కెటు ఉన్న స్థలంలో సుమారు 80 అడుగుల లోతున్నూ, తూర్పున మాలపల్లి వైపున సుమారు 10 అడుగుల లోతున్నూ నీరు నిలచి ఉంటుంది.

2. అప్పుడు శ్రీ రామాలయమున్నూ, శ్రీ వరసింహస్వామి ఆలయము రెండున్నూ చిన్నలంకలవలె ఉంటవి.

3. శ్రీ రామస్వామి మండపం పూర్తిగా నీటిలో మునిగిపోతుంది.

4. రంగనాయకుల మెట్ట, మెట్టమీద కట్టడాలు ఆలయములు కలిసి ఒకలంకగా ఏర్పడును.

ఈ విధంగా భద్రాచలం ఊరి ఏడాదికి ఆరు మాసాలో ఎనిమిది మాసాలో జలమయమగును.

యాత్రికుల సౌకర్యార్థం పెద్ద కొండమీద నుండి శ్రీ రామాలయానికి రెండు మైళ్ల పొడవైన పెద్ద వంతె

మద్రాసు రేసులు

1944-45

సమ్మర్ మీటింగు

24-3-1945 శనివారము

"విక్టరీ కప్"

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే

కందిపప్పు సప్లయి

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వేకు 1945 ఏప్రిల్ నెలలు జూన్ వరకు మూడు నెలలు కందిపప్పు సప్లయి చేయుటకు మద్రాసు సిటీలోని వర్తకుల వరకే మాత్రమే సీలు వేసిన టెండర్లు కోరబడుచున్నవి.

సప్లయి చేయబడు కందిపప్పు శ్రేష్ఠమైనదై యీ సంవత్సరపు పంటదై వుండవలెను మంచి రుచి, వాసన కలిగివుండి దానిలో పొట్టుగాని, కర్రీగానిట్టివుండగూడదు. పప్పు వుడికే కాలము 30 నిమిషములకంటె హెచ్చుగా వుండగూడదు.

కావలసిన సరుకు మొత్తము 37 టన్నులు. పైన తెలిపిన మూడు మాసములలో సదరు మొత్తము మాసమునకు 12 టన్నులవంతున సమానముగా సప్లయి చేయవలెను.

రాయపురం, రైల్వే స్టాపు డిపోకు ఉచితంగా డెలివరీ యిచ్చునట్లు ఒక్కొక నికరం యింపీరియల్ మణుగుకు అనగా అమ్మకమువన్ను, గోనె ఖరీదు చేర్చి. మూడు నెలలకున్ను, ఒకే రేటు తెలియ పరచవలెను.

సప్లయి చేయబడు కందిపప్పు మచ్చు 6 పౌ॥ లకు తక్కువకాకుండ, టెండరు ముగింపు తేదీకి ముందుగా దినపు సంతకము చేసినవారికి చేరునట్లు పంపుకొన వలెను 1945 ఏప్రిల్ 2-వ తేదీ ము॥ 3 గంటలకు టెండర్లు ముగింపబడును.

మద్రాసు, పార్కుటౌను, ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే పే మాస్టర్ అండ్ క్యాషియర్ వద్ద ధరావతు మొత్తము రు 250/-లు చెల్లించి సదరు చలానా రసీదును టెండరుతో జతపరిచి పంపవలెను. ఆ ధరావతు సొమ్ము తిరిగి వాపసు చేయబడును.

గెలుపొందిన టెండరుదారు, కంట్రాక్టును సక్రమముగా నెరవేర్చుటకుగాను లోగడ చెల్లించిన ధరావతు సొమ్ము కాక, ఆదనముగా రు 1000/-లు నగదు సెక్యూరిటీ యివ్వవలెను. ఈ సొమ్ముపై వడ్డీలేదు.

దీనికి ప్రత్యేకముగా టెండరు ఫారం లేదు. టెండరుదారులు తమ టెండర్లను సాధారణ జాబులలో పంపవచ్చును తక్కువ టెండరును గాని మరియే టెండరును గాని అంగీకరింపవలసిన బాధ్యత లేదు. సంతకము చేసినవారికి లేదు. ఆవసరమైనచో కంట్రాక్టులో కొంత భాగమే యిచ్చుటకు వారికి అధికారము కలదు.

Park Town, Madras. 21—3—45. } Dy. General Manager. (W. P.)

ఆంధ్రబ్యాంక్ లిమిటెడ్.

స్థాపితము: 1923

హెడ్డాఫీసు: మచిలీపట్టణము.

ఉత్తరసర్కారులంటను ఆఫీసులుకలవు

మద్రాసు బ్రాంచి

బాంబేమ్యూచుయల్ బిల్డింగ్సు

378 యెస్ప్లనేడ్.

టెలిఫోన్: 3641.

అన్నిరకములు బ్యాంకింగు సౌకర్యములు యివ్వబడును.

వంగల వెంకటరమణయ్య, ఏజెంటు, మద్రాసు బ్రాంచి.



డబ్బుతో కొనగలిగిన శ్రేష్ఠమయిన సిగరెట్లు బాగా పదును చేసిన నాణ్యమైన సర్జినియా పొగాకుతో చేయబడినవి.

W. D. & H. O. WILLS. BRISTOL & LONDON.

NG/17

వెలం ప్రకటన

ది నైతో ఇండియా టుబాకో కంపెనీ, లిమిటెడ్, గుంటూరు.

సదరు కంపెనీవారిచిన యీదిగువ సర్వేనంబర్ల శేరీమోకాసాలను మంగళగిరి రహదారి బంగాళాపక్క జే 27-3-45 న పగలు 11-30 గంటలకు బహిరంగవేలములో విక్రయించబడును. పాటమరకులు పాటకాలమందు తెలుపబడును.

వేలము ఆస్తి: 1-వ అయిటము. గుంటూరు డిస్ట్రిక్టు మంగళగిరి సబుడిస్ట్రిక్టు నవులూరు గ్రామంతాలూకు పట్టా నెం. 650, డి॥ నెం. 803, 2-వ రెటరు రు. 2-14-0 శిస్తుగల యా 1-78 న్నా.

2-వ అయిటము. డిటో గ్రామముతాలూకు డిటో పట్టా డి॥ నెం. 784-A గుర్తు రు. 3-4-0 శిస్తుగల యా 3.26 రెంట్లు.

3-వ అయిటము. డిటో గ్రామముతాలూకు పట్టా నెం. 598 డి॥ నెం 803/1 రు రు. 6-12 0 శిస్తుగల యా 4-59 రెంట్లు.

కొంతపనేని రామశేషయ్య, ఎం.ఏ., బి.ఎల్., లిక్విడేటరు, ది నైతో ఇండియా టుబాకో కంపెనీ, లిమిటెడ్.

నోటీసు

చిత్తూరు డి॥ ము॥ కోర్టులో O. S. No. 375 of 1944

వాది:-యం. జి. వెంకట్ రెడ్డి.

ప్రతివాదులు:-(1) చిత్తూరు తాలూకా కూర్మాయపల్లిలో యుండు కొప్పల మునిరెడ్డి, (2) తిరుపతి కర్నూలవీధిలో యుండు కొప్పల వీరాసామిరెడ్డి.

పై వాది ప్రోనోటు బాపత్తు రు 605-12-0 ను రాబట్టుటకై ప్రతివాదులపైన చేసియుండు దావా 5-4-45 తేదీకి విచారణ వాయిదా వేయబడియున్నది. ఆ దినము హాజరు కానియెడల ఎక్సుపార్టీగా తీర్పు కావబడును.

చిత్తూరు, 20-3-45. } కె. నరసింహాచార్యార్, వాది వకీలు.

ఆంధ్ర విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షత

సి. ఆర్. రెడ్డిగారు విరమించుకోవాలి

ఆంధ్రపత్రికా సంపాదకులకు,

అయ్యా,

ఆంధ్ర విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుని ఎన్నిక ఈనెల 24 వ తేదీన జరగనున్నది కనుక 9 ఏండ్లుగా విశ్వవిద్యాలయము యొక్క ముందజ వేసినదీ ఒక్కసారి సింహావలోకనము చేసెదము గాక.

డా॥ రెడ్డిగారు తమ క్షేమమును విశ్వకళాపరిషత్తు శ్రేయస్సును కాంక్షించి ఇన్నేండ్లు తమ స్థానమునుండి తప్పుకొనుట మేలు. ఆయనకు వార్ధక్యముపై కొన్నది. నుంటూరు ఆరోగ్యము పవలేదు. అందుచేత త్రిమ్మారులో నుండుటయు, స్వయముగ వ్యవహారముల నిర్వహించుకొనలేక పోవుటయు, పరులపై ఆధారపడుటయు తటస్థించుచున్నది. ఇది చిట్ట చివరిదాయె.

అధికారమును చిరకాలము అంటిపెట్టుకొన్న అందరివలెనే వారికి కొందరిపై పక్షపాతము, మరికొందరి ఎడ ఏహ్యభావము ఏర్పడినది, పోనీ ఇని యోగ్యతాతేలపై నైననూ ఏర్పడినవి కావు. అయిన తన ఆదరానుగాయలనుబట్టి జీతాల హెచ్చింపులు, అలవెన్సులు ఇచ్చుచుండును ఉద్యోగము భద్రముగ నుండునని ధైర్యము లేదు. విశ్వవిద్యాలయ అవసరముల భక్తి తాత్పర్యములు గలిగి మెలగవలసి వచ్చుట గాక వ్యక్తులకు జెవరి చరింపవలసివచ్చినది.

ఉపాధ్యాయుల సహోదా

డా॥ రెడ్డిగారి హయాములో ఉపాధ్యాయుల హోదా అధ్వాన్నమైనది. తద్వారా సామర్థ్యత వృద్ధియైనది. జీతములు, గ్రేడులు రెండుమార్లు కోసివేసిరి. చెయ్యవలసిన పనిని పెంచిరి. పని తక్కినది-జీతము హెచ్చినది ఒక్క వైస్ ఛాన్సలరుకు మాత్రమే.

వైవర్ష, త్రివర్ష ఇంక్రిమెంట్లు వార్షికములే చేసికొనినాడు. ఇతరులకు కఠినమైన సెలవు రూల్సు సృష్టించినారు. ఉన్నత పాఠశాలలో నేర్పుతత్వము కాని స్థితిగతులు విశ్వవిద్యాలయ కళాశాలలలో పిపాటయి పోయినవి. ఆనర్సు, పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సులలో బోధన సరిగా లేదు. విద్యార్థులకు వీరు ఉచితముగా విద్య నిచ్చుటలేదు. ఇది ఏమి అని అడిగిన ఆనర్సు విద్యార్థులకు బోధనతో పనిలేదు అందురు.

పెక్నాలజీ

సమర్థతతో డిపార్టుమెంటుల నడుపవలెనను ఉద్దేశ్యము ఏ కోశమునా ఉన్నటు కనిపించదు. ఏ విశ్వకళా పరిషత్తునకైనమా అందుగల ఉపాధ్యాయ బృందమే కీర్తి ప్రతిష్ఠలకు ఆకరము. డా॥ రెడ్డిగారి ఈ విషయమున ఎట్టి శ్రద్ధనూ చూపలేదు. ఆంధ్రవిశ్వవిద్యాలయ ప్రత్యేకత ఏమనగా పెక్నాలజీశాఖ. దీనికి డా॥ ఉల్ఫ్ గారు, అధ్యాపకులుగ నున్న ఒక్క సంవత్సరము తప్ప అధ్యాపకుడే లేడు. పరీక్షకులాళులో వ్యక్తిగత కారణముల ముగ్ధులని తీసుకువచ్చి వేసినారు. పెక్నాలజీ అన్న అప్లయిడ్ కెమిస్ట్రీయే కనక కెమిస్ట్రీశాఖ పెద్దనే దీనికి గూడా చాలకాలం పెద్దగా ఉంచారు. తనకు నచ్చిన మనిషి దొరికిన తక్షణమే ఆ సిద్ధాంతము నత్యజించినారు.

గణితశాస్త్రశాఖ

గణితశాస్త్రశాఖ విశ్వవిద్యాలయములో స్థాపించిన వాటిలో మొదటిదే. దీనికి అధ్యాపకులు తలకాయిలేరు ఈ మధ్యనే తలెత్తిన అప్లయిడ్ మేథమెటిక్సుశాఖకు అధ్యాపకునితెచ్చారు. సంఖ్యలో కామర్సుశాఖ అత్యంత బహుత్తరమైనది. దక్షిణ భారతమంతటినుండి విద్యార్థులు వత్తురు. కాని ఇంతశాలకు ఉపాధ్యాయుడే లేడయ్యె. ఇప్పుడు మరియొక సిద్ధాంతము తలెత్తినది. కామర్సుకూడా ఎకనమిక్సును విడదీసి విషయముగారు కాబట్టి ఈ అధ్యాపకునే ఆ శాఖనగూడా పాలింపజూచుచున్నారు. దీనికిగూడా వ్యక్తిగత కారణములే కారణము. దీని ఆచరణలో అమలు జరిపినారుగూడా. ప్రొఫెసరు షిప్పులు, రీడర్ షిప్పులు ఖాళీఅయినపుడు వారిపని చూచుటకు ట్యూటర్లను డిమాన్స్ట్రేటర్లనే నియోగించుచున్నారు. అందువల్లనే బోధన దెబ్బతింటోంది.

వైస్ ఛాన్సలరు-సిండికేటు

యూనివర్సిటీ కళాశాలలు, బోధన పరిశోధనలలో డా॥ రెడ్డిగారి అధికారమునకు అడ్డులేదు. అందువల్ల ఆయన నిరంకుశుడైనాడు. పోనుపోను సిండికేటు ఆయనకు మరిన్ని అధికారముల కట్టబెట్టుట లక్షణమైనది. రెండు మూడు నెలల కొకసారి సిండికేటు సమావేశ మగుచుండును. మహాజరిగితే ఒకరోజు సభచేస్తారు. ఎజండాయా, తలసున్నకలుగా ఉంటుంది. అందులోని చాలా హంతాలు పత్యులు మాటినపాపానైనా పోయిఉండరు. అంత ఎజెండా అనాడే చేతికందిస్తారు. నల్లేరు మీద బండిలా వ్యవహారకాండ నడచిపోతుంది. మిగిలిన హంతాలు వైస్ ఛాన్సలరుకు నచ్చేయ్యాలి అనుకుంటే, గ్రాసిలరు పిలుపుమేరకు వచ్చి అధికారులు వైస్ ఛాన్సలరుతో సమావేశము చెయ్యటం విచిత్రం. ఇదివరకు యూనివర్సిటీ కళాశాలల పరిస్థితులు అధ్వాన్నమగుటకు హేతువైనది.

అనుబంధ కళాశాలలు

అనుబంధ కళాశాలల నిర్వహణకు యూనివర్సిటీ కొన్ని నిబంధనలు, నియమములు ఏర్పాటు చేస్తుంది. వారు సమర్థతతో కొన్ని ప్రమాణములను నిలుపవలసి ఉంటుంది. తగిన అర్హత గలవారిని ఉపాధ్యాయులుగ నియమించి, ఇంత జీతం ఇవ్వాలని ఉంది వారిపై కొన్ని పరతులు గూడా ఉన్నయి. ఈ సందర్భములలోనూ ఇతర విషయములలోనూ వారు యూనివర్సిటీకి రిపోర్టులు పంపించాలి. వాటిపట్టి అని ఎల్లా పరిచేస్తోంది వైస్ ఛాన్సలరూ, సిండికేటూ తెలుసుకోవటానికి ప్రయత్నిస్తారు. ఇవేమీ యూనివర్సిటీ కాలేజీలకు వర్తించటం లేదు. నిబంధనలు నియమాలు లేకనా? అని కొల్లలు. విశ్వవిద్యాలయ కార్యనేత అయినవాడే ఈ యూనివర్సిటీ కాలేజీలకు పెద్ద అయ్యాడు. కాలేజీల పెద్దగా తానుచేసిన పనిని యూనివర్సిటీ అధికారిగా తనే తనిఖీ చేసుకోవాలి. ప్రతి అనుబంధ కళాశాలకూ స్టాఫ్ కౌన్సిలు ఉండాలిగాని దీనికి మాత్రం ఉండదు. ప్రతి అనుబంధ కళాశాలలోనూ పరిపాలక వర్గంలో ఉపాధ్యాయులకు తగిన ప్రాతినిధ్యం ఉండాలి. కాని ఇక్కడ ఉపాధ్యాయులకు అతిలపు రావడమే మహాపరాధంగా పరిగణిస్తారు. వీరు వైస్ ఛాన్సలరుకు కింకరులై 'జాహానుజాసులు'గావాలి' అనుబంధ కళాశాలలో కొత్తశాఖ తెస్తే ఇన్ స్పెక్షను కమిషనును నియమించి పెద్దతంతుజరిపి, దాని ఆర్థికస్థితి, వసతి, గ్రంథాలయం, లేబొరేటరీ - ఇవన్నీ ఉన్నది లేదీచూస్తారు. యూనివర్సిటీలో మటుకు ఏశాఖ ప్రారంభించినా ఎతనితోనూ ప్రమేయంలేదు. డిపార్టుమెంటులు ఎల్లా నడుస్తున్నవో అడిగేవాడు లేకుండాగూడా వ్యవహారం సాగుతూ ఉంటుంది. ఇనంతా డాక్టరు రెడ్డిగారి పరిపాలనలో జరిగిన అభివృద్ధి!

కళలనిర్లక్ష్యం

ఉపాధ్యక్షులుగా డా॥ రెడ్డిగారుచేసిన వాటిలో కళలు సమాజశాస్త్రమంటే చూపిన నిర్లక్ష్యం అతిశయకారణమైనది. ఈ నిర్లక్ష్యానికి సాటిలేదు. ఈనాడు విజ్ఞానమంటే ఎవ్వడు కించపరుపడు. ఇప్పుడు పరిశోధనకూ ఆక్షేపించడు. ఆంధ్రవిశ్వకళాపరిషత్తు 20 ఏండ్లు క్రితం వెలసినపుడు ఆంధ్రకళలకు ఇది అటపట్టవుతుందని ఆంధ్రజాతి ఉవ్విళ్లూరింది. ఆంధ్రములో బోధన జరుగుతుందని ఆశపడింది. ఆంధ్రచరిత్ర సమగ్రము బయటపడగలదని కేరింతలు కొట్టింది. కాని పిటన్నిటిని- కళలవిషయమును డా॥ రెడ్డిగారు పూర్తిగా నిర్లక్ష్యముచేయుటవల్ల ఆ ఉత్సాహమంతా నీరైపోయినది. ఎక్కడ ఉన్నామే గొంగళి అంటే వేసిన చోటనే అన్నట్లు 1926 లో ఎక్కడ ఉన్నామో ఈనాటికీ అక్కడేనిలబడ్డాము.

పరిశోధన

విశ్వకళాపరిషత్తువారు చేసిన పరిశోధనమూలాన్ ఈమధ్యనే ఒక పుస్తకాన్ని ప్రకటించారు. వైన్నకు సంబంధించి అందులో 40 పేజీలు ఉన్నయి. మరి అరుపేజీలు ఇతరానికి సంబంధించినవి. కళలకు సంబంధించి 14 పేజీలకు మించలేదు వైన్న సందర్భంలో మొదటినుంచీ అపకుంఠా పరిశోధన సాగించారు. కళలలో 1940 నుంచి చాలా తక్కువపని జరిగింది. అంటే అతిపూర్వం ఇచ్చిన కొద్ది ప్రోత్సాహంగూడా తర్వాత ఖడేరావ్ అయిందన్నమాట. వైన్న ఉపాధ్యాయుల సంఖ్య నానాటికి పెంచేశారు. కళల సందర్భంలో నానాటికి తీసిపట్టు వేశారు పరిశోధన కార్యాలకుగాని ప్రతివానికి కొంత గ్రాంటు నిస్తారు. కళలకుమటుకు ప్రోద్బలంలేదు. డా॥ రెడ్డిగారు తొలగితేనే కళలకు సంబంధించి ఏమీ జరుగదు అనేటంతవరకు పరిస్థితులు వచ్చాయి. లైబ్రరీగ్రాంటు కోసేశారు ఇండియాలో లభ్యమయ్యేవి పోర్టుబూ పుస్తకాలే కొనలేకపోతున్నారు. అల్లాంటప్పుడు వ్యక్తులకు గ్రాంటుల ప్రశంసరాదు మద్రాసు విశ్వవిద్యాలయంలోనూ, భారతదేశంలోని ఇతర విశ్వకళాపరిషత్తులలోనూ చరిత్రపరిశోధన ఇంతకన్న హెచ్చుగా సాగించారు. వైన్సు కూ, సమాజశాస్త్రానికి న్యాయం చరిగా జరగటానికీ, ఈకారణాలన్నిటినిబట్టి ఈ ఉద్యోగంలోఉండేవారు మారటంఅగత్యం.

ఆఖరు మాట

అధికారాన్ని పట్టుకొని ఊగిసలాడేవారు, వారి నంటిపట్టిన దుష్టగ్రహాలు విద్యాలయ ద్వారాలకు దూరం కావాలంటే, విశ్వకళాపరిషత్తు నందలి అన్ని శాఖలనూ సామర్థ్యముతో నడిపించాలంటే, విశ్వవిద్యాలయ ప్రాంగణానుంచి పక్షపాతాన్ని, ఆశ్రిత వాత్సల్యాన్ని పారద్రోలాలంటే, విశ్వకళాపరిషత్తు సర్వతోముఖాభ్యుదయాన్నాధారంటే ఉత్తమ విద్యపై నూత్నంగా ఆలోచించి కృషి చెయ్యగల కొత్త ఉపాధ్యక్షుడు అగత్యము. ఈ మార్పు చాలా అత్యవసరం.

ఇట్లు

మామిడిపూడి వెంకటరంగయ్య.

సంపాదకలేఖలు

ఆంధ్రవిశ్వవిద్యాలయం

ఆర్కాట్:—సర్ రామలింగారెడ్డి గారి చలవ ఆంధ్రవిశ్వవిద్యాలయమునకు అపకారమే ఎక్కువ జరిగినది. ఏదైన ఒక శాఖలో ప్రధానముగ ఆంధ్ర చరిత్రలో నైన ప్రత్యేక విశిష్టతను చూపగలిగినారా? మైసూరులో కన్నడం మాట్లాడువారు 57 లక్షలు తెలుగు 10½ లక్షలు హిందుస్తానీ 2½ లక్షలు. అక్కడి ఒక్క తెలుగు ధురీణుడైన కోలారు సీమలో ప్రాథమిక విద్యబోధించే తెలుగు పాఠశాలలను రద్దు చేసి ఆంధ్రమాగాణిలో తెలుగు బాలురకు కన్నడము ప్రవేశపెట్టెను. రెడ్డిగారికి ఆంధ్రాభిమానములేదు, ఆంధ్రరాష్ట్రాభిమానం లేదు. రాయలసీమాభిమానములేదు. స్వార్థము, స్వాభిమానము స్వప్రతిష్ఠము - ఇవి హద్దులో మిగిలిన విశేషములు.

రెడ్డిగారు ఆంధ్రవిశ్వవిద్యాలయాభివృద్ధియే ప్రధానముగ కావలసిన వారైనచో లక్ష్మీనారాయణగారి ధూరివిరాళము పోగొట్టుకుందురా? లక్ష్మీనారాయణగారు రెండులక్షల గ్రంథాలయమును ఇచ్చి యుండిరి. కాని వారికి చెవనాడ వచ్చు పరికి విశ్వవిద్యాలయంవారి ఆహ్వానము లేకపోయెను. అసలు కారణం వేరు. ఈ లోపలితంత్రమే ముప్పదులేక ఏబదిలక్షల విరాళము పోగొట్టినది. ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంకను ప్రారంభస్థితిలోనేఉన్నది. ఎప్పుడూ డబ్బుఅవసరమే. కోటిన్నర వ్యయపరచిన కాశీ విద్యాలయ మునకే ఇంకా లక్షలు కావలసి యున్నది. జయపురం ధూరివిరాళము మాత్రం రెడ్డిగారు తెచ్చిపెట్టిరా? లేదు. తిరువాన్కూరు దానమునకు మహారాణి ఔదార్యము కాని రెడ్డిగారి గొప్పకాదు. వైజాం ఇచ్చిన లక్ష 40 వేల చదరపుమైళ్లు 80 లక్షుల ఆంధ్రులు కల తెలంగాణమునకు రాజైన వారినుంచి ఒకలక్ష విరాళము తీసికొనుట పరిహాసాస్పదము. ఏ పెద్ద జమీందారుని కౌన్సిలుకు పిలచినా ఒకలక్ష ఇచ్చును. మరి రెడ్డిగారు సాధించిన విశేష సంపాదన లేవీ కనబడవు.

ఒక విలేఖరి ఆషుతోష్ ముఖర్జీ సాదృశ్యం తెచ్చెను కాని ఇచట రెడ్డిగారు తమ ప్రత్యేకపార్టీని బలపరచుకొనుచున్నారు. ఒక విశ్వవిద్యాలయమునకు సృష్టికర్తయై, కోటిన్నర సంపాదించి ప్రతిష్ఠించిన మాలవ్యాజీయే బలవంతమున విరమింపవలసి వచ్చెనని జ్ఞాపకముంచుకోవలెను.

విశ్వవిద్యాలయమునుండి మెరికలవంటి విద్యార్థులు వెళ్లిపోవుచున్నారు. వెంకటరంగయ్య, డాక్టరు రామకృష్ణరావు, పురుషోత్తంవంటి వారలు విరమించిరి. ఇంకను ఎందరు వీడెదరో తోచుటలేదు. విశ్వవిద్యాలయములో ఆదరణ తక్కువకొంత, అర్హమైన చేతనములేక కొంత హేతువులు ఇదంతా రెడ్డిగారి ప్రయోజకత్వమనిపించుకొనునా?

నాగార్జునకొండ శిల్పములను గురించి సెనేటులో అభిప్రాయము ప్రకటింపవీలులేదు డా॥ యం. వి. కృష్ణరావుగారి తీర్మానమును యెగతాళిచేసిన ఆంధ్రాభిమాని మనరెడ్డిగారు. వారు తొమ్మిది సంవత్సరముల పాలనతో తృప్తిచెందుట చాల మంచిది.

సుపర్ల శ్రీరామనృసింహం
అమలాపురం.

* * *

ఆర్యా!

శ్రీ రామలింగారెడ్డిగారు చాలకాలము నుంచి ఉపాధ్యక్ష పదవి నలంకరించియున్నారు. వారి ప్రతిభా విశేషము లెట్టివైనా, వారు విశ్వవిద్యాలయమునకు చేసిన మేలు ఏమిటని యోచన చేయగా నాకేమియు కనపడదు. రాయలసీమవారిని మన ఆంధ్ర విశ్వవిద్యాలయమున నడిపేటంలో వారు యిన్ని సంవత్సరము లైనను సఫలీకృతులుకాలేదు. మరియూ రాయలసీమవారు మన విశ్వవిద్యాలయములో చేరు అళ్లుకూడ సన్నగిల్లుచున్నవి. ఇదిన్నీగాక విశ్వవిద్యాలయము స్థాపితమై సుమారు 18 సంవత్సరములైనప్పటికిన్నీ ఏమిన్నీ వృద్ధిలేదు. ఒక్క వృద్ధిని చూపించు కాలేజి అయినను మనకు లేదు. ఇంజనీరింగు, వ్యవసాయము మున్నగు వృత్తులు గరపు కాలేజీలు మనకు ముఖ్యావసరమైనప్పటికిన్నీ, అట్టి కాలేజీలు యితరత్రా వుండుటచే మన ఆంధ్రవిద్యార్థులు పెక్కుబాధలు పడుచున్నప్పటికిన్నీ, దీనిని గురించి యోచన కనపడదు. రాబోవు ఎన్నికల నిమిత్తం ఒక ఎస్టుగడ అన్నట్లు లా కాలేజీ పెట్టెదమనినారో. దానికిన్ని యింకా స్థలము తగువు తేలలేదు. విశ్వవిద్యాలయ వ్యవహారములలో శ్రీ రెడ్డిగారి నిరంకుశ ప్రభుత్వము తప్ప ఏమీ కనపడదు.

వాడ్రేవు రమేశచంద్ర,
పెద్దాపురం.

హిందుస్తాన్ వర్తాతపాలు

మార్చి 20 న ఉదయం 8 గంటకు

		గ. క. వ.
అలహాబాద్	...	95 66 —
బొంబాయి	...	91 71 —
కలకత్తా	...	93 76 —
కాన్పూర్	...	95 64 —
డార్జిలింగ్	...	82 46 —
ఢిల్లీ	...	97 67 —
జబల్పూర్	...	98 67 —
డేరాడూన్	...	84 61 —
కరాచీ	...	84 71 —
లాహోరు	...	88 63 —
లక్నో	...	94 64 —
నాగ్పూర్	...	104 67 —
పాట్నా	...	93 68 —
పెషావర్	...	80 57 0 2
షిల్లాంగ్	...	71 59 —
సిమ్లా	...	67 52 —
మద్రాసు	...	91 73 —

గ=గరిష్ఠము, క=కనీసము - ఎండవేడిని తెలుపును. వ=వర్షము.

చిత్తూరు, మార్చి 16.— కులశేఖరపట్నం కేసులో మరణశిక్ష విధింపబడిన కాసిరాజన్, రాజగోపాలన్ గార్లను కనికరించి మరణదండన రద్దుచేయకోరుతూ చిత్తూరు న్యాయవాది సంఘం వారు తీర్మానించి వైస్రాయికి తంతి మూలంగా తెలియపరచారు.

నోటీసు

రాజాం, డిస్ట్రిక్టు మునసబు కోర్టు

ఫైలు నెం. ఒ. ఎస్. 114/39 రు లోని పార్టీలచే (వారు వాటాదారులుగా గూడ అయివున్నారు), నా కొసంగబడిన అధికారము నవసరించి, విశాఖపట్టణము జిల్లా, బి. ఎన్. రైల్వే, సీపురుపల్లి రైల్వే స్టేషనుకు దూరముగా వున్న 'సత్యనారాయణ రైస్ అండ్ గ్రౌండ్ నట్ మిల్లు" అని పిలువబడే ఆవరణ, అందులోని మెషినరీ, బిల్డింగు, సదరు మిల్లు ఆవరణలో 19-4-1945 ము॥ 2 గం॥కు బహిరంగముగా వాళ్లు వేలం చేయబడునని యి నుమూలమున తెలియపరచుచున్నాను. మిల్లు బాగా పనిచేయు స్థితిలో వున్నది. 18 హెచ్. పి. కే. క్లాసు యింజను, 25 హెచ్. పి. బాయిలరువున్నవి. కొనదలచుకొన్నవారు సదరు మిల్లును పూర్వయజమానుడైన శ్రీ ఎం. ఎస్. రంగనాయకులు నాయుడుగారి ద్వారా గాని, మేనేజరయిన శ్రీ యస్. భద్రయ్యగారి ద్వారా గాని, యేరోజునయినను వుదయము 8 గం॥లు సా॥ 6 గం॥ల మధ్య తనిఖీ చూచుకొనవచ్చును. అమ్మకము పరతులకు మిల్లు వివరములకు నా ఆఫీసులో ఆడిగి తెలిసికొనవచ్చును. ఇందులో నా స్వంత బాధ్యత యేమిన్నీ లేదు.

జి. రామమూర్తి, బి. ఏ. బి. ఎల్.
అడ్వకేటు.
ఆర్బిట్రేటరు, విశాఖపట్టణము.

గృహరక్షణమును బలపరచుట

ప్రతినిమిషము లెక్కింపవలసిన దినములు

యుద్ధదినాలలో ఇది చేయవలసినపని ఇది చేయవగనిపని అనుమాటయే లేదు. రాత్రిం బవళ్లరో భేదములేదు. కాలము చాలా ప్రధానమైనది. ఆహారమును, సౌటువస్తువులను పరిశ్రమ కేంద్రములకు పంపవలెను. తయారైన వస్తువులను అవసరమైన స్థలములకు పంపవలెను. ఇవన్నియు తగినంత స్వల్ప కాలములో చేయవలెనన్న చిక్కులుగాని, ఆటంకములుగాని యుండరాదు.

ఇట్టి జాతీయోద్యమములో హార్లిక్స్ చాలా తోడ్పడును. దేశములో రోగిష్టు లున్నవారిపనిని ముగించుటకు ఆలస్యమగును. హార్లిక్స్ ఈ ఆలస్యములేకుండ జేయును. నిశ్శక్తులుగానున్న రోగులకు అధికారములో పటుత్వమును, శక్తిని చేకూర్చుటలో హార్లిక్సుకు మించినదిలేదని డాక్టర్లు బాగుగా ఎరుగుదురు. రోగి కాన్నాళ్లలోనే తన పనిలో ప్రవేశించును. దీనిలోనున్న వస్తువులు తగువిధానములో కలుపబడినందున సులభముగా జీర్ణమగుటచేత, రుచిగా నుండుటచేత ఇది నరముల పటుత్వమును వృద్ధిపరచి, నవచైతన్యమును చేరాడ్చును.



హార్లిక్స్ ఇంతకుపూర్వము వలె యదేచ్ఛగా లభించుచు. రోగులకు, మొదలు ఇవ్వవలెను. కాబట్టి మీకు దొరికినప్పుడే పాడుకొనుడు.



మోతాదు: పిల్లలకు 5 మొదలు 10 చుక్కలు. గర్భిణీ స్త్రీలకు పరేంతలకు. పెద్దవారికి. పాలలోగాని, నారింజ రసములోగాని. పదిచుక్కలు.

ధరు: 40 c. c. సీసా ఖరీదు రు 3—2—0 అ.

అందరు కెమిస్టులు, డ్రగ్గిస్టులవద్దను, మద్రాసు మోంబురోదు, మద్రాసు గవర్నమెంటు ప్రాథమిక సేల్సు డిపోలోను దొరకును.

Adamin

HIGH POTENCY SHARK LIVER OIL

GOVT. OIL FACTORY, CALICUT.

ప్రతి తల్లియును ఉడ్‌వర్డ్స్ గ్రైప్‌వాటరు యొక్క శ్రేష్ఠమైన గుణమునుఎరుగుదురు అది బిడ్డలను కాపాడుచున్నది

WOODWARD'S GRIPE WATER

keeps baby well

"పాముతో పోవాడు" గుప్తగంటే అనగైన పుస్తకపు గ్రైప్‌వాటర్, కాల్పి కడుపు నిప్పుల నేమం కొంటారై తల్లులు వీనిని దాగా గమనింపవలెను.

I-WW109-11 TEL W. WOODWARD LTD. LONDON, ENGLAND.



అద్భుతమైన ఆలిండియా టీమ్‌లో చేరినట్లయితే వారిని మీరు గట్టిగా కొట్టగలరు. అది భారత విమానదళము. అందు చేరినవో మీరు విమానముపై ఎగిరి, ఆకాశములో అటలాడగలరు. మీరు రెండు "రెక్కలను" ధరించెదరు. ఆ రెక్కలను సంపాదించుటకు మీరు శక్తిగలిగి యుండవలసి యుంటుంది. విజ్ఞానము—శిక్షణ, విద్య—యదార్థముగా, లేదా మరి యేవరముతో పిల్చుకొండిగాని, మీరు అప్పుడే అందులో చేరినట్లయితే గొప్పతనము సంపాదించగలరు. భారత విమానదళములోని భారత యువక రత్నములతో చేరుటకు నిశ్చయము చేసుకొనుడు.

యుద్ధానంతరము ఉద్యోగమును గురించికూడ ఆలోచించుటకు ఇదే సమయము!

* భారత విమాన దళములో యువ్వబరు శిక్షణ, అందులో కలుగు అనుభవము, యుద్ధానంతరము పౌరజీవితములో మంచి ఉద్యోగమును సంపాదించుకొనుటకు అర్హతనిచ్చును.

* తమ కంట్రోలులో యున్న అనేక శాఖలలో యుద్యోగములందు ఇకే వచ్చినచో యుద్ధము ముగియువరకు వాటిని అటులనే యుంచుటకు ప్రభుత్వము గ్యారంటీ యిచ్చినది. సైన్యములలో పనిచేసివచ్చినవారు వీటియందు నియమింపబడుదురు.

* ప్రభుత్వపు ధనముతో కొన్ని వృత్తులలో, ఉద్యోగములలో కొందరు సైనికులకు శిక్షణ యిచ్చు నిమిత్తము ప్లానులు తయారు చెయ్యబడుచున్నవి.

* యూనివర్సిటీ విద్యార్థులయినచో, యుద్ధానంతరము తమ విద్యను సాగించుకొనుటకు సౌకర్యములు యేర్పాటు చెయ్యబడెను. సరియైన వివరములను మీ యూనివర్సిటీ అధికారులవద్దనుంచి తెలుసుకొనవచ్చును.

ఈ కూపనును చింపుము. దానిని మీరు సమీపమున యున్న ఇ. డి. (వైమానికేతర) రిక్రూటింగు ఆఫీసరుకు పోస్టులో పంపుము. ఆయన మీకు దరఖాస్తు కాగితమును పంపును. అందు షరతులను, భారత విమాన దళములో వైమానికులుగా పని చేయుటకు నిబంధనలును యుండును.

పేరు _____

అడ్రసు _____

_____

_____

భారత విమాన దళమునకు కావలసినవారు.

మంచి ఆరోగ్యము కలిగి, దృష్టిదోషము, చెవుడు లేనిదై, 17½-28 మధ్య వయస్సు గలవారు కావలెను. వారు విమానములో పెళ్ళగల శ్రమకు ఆగ గలిగి యుండవలెను. ఇంగ్లీషును వ్రాయుట, చదువుట తెలిసియుండి, మెట్రిక్‌మీద మంచి విద్య యుండవలెను.

మీ పేరును దగ్గరలోని జి. డి. ఆర్. టి. కు పంపిన్చి, జి. డి. ఎఫ్. జి. డి. (పైలట్సు) రిక్రూటింగు ఆఫీసరు, 1 రుసేట లైన్సు, మౌంట్‌రోడ్, మదరాసు.

1532 TG

సురజ్‌మల్స్ వజ్రములు

313, ఎస్‌ప్లనేడ్, మదరాసు.

శాన్‌ఫ్రాన్‌సిస్కో సభకు భారతీయ ప్రతినిధులు

స్టేట్‌కౌన్సిల్‌లో తిరుమలరావుగారి తీర్మానం

ఢిల్లీ, మార్చి 21: అమెరికాలో సాన్‌ఫ్రాంసిస్కో నగరమందు వచ్చేమాసంలో జరుగనున్న అంతర్జాతీయ శాంతి భద్రతల రక్షణ విధాన నిర్ణయసభకు భారతదేశము తరపున ప్రజలచే ప్రతినిధి వర్గములో తగినంతమంది అనధికారులను కూడా చేర్చవలసినదిగా బ్రిటిషు ప్రభుత్వానికి విన్నవించవలెనని ఇండియా ప్రభుత్వమువారిని కోరుచున్నాము" అనే తీర్మానమును నేడు స్టేటు కౌన్సిలుసభలో యం. తిరుమల రావుగారు ప్రతిపాదించుచు యీ క్రింది రీతిగా ఉపన్యసించారు:—

సాన్ ఫ్రాంసిస్కో సభకు భారతదేశ ప్రతినిధులను గవర్నమెంటు వారే నియమించారు. వారు ప్రజలచే నియమింపబడిన ప్రతినిధులు కారు. ఈ భారతదేశ ప్రతినిధులు ఆ సభకు వెళ్లి అచట దక్షిణాఫ్రికా ప్రతినిధియగు స్మట్సునేవాని ప్రక్కన కూర్చుండవలెను. స్వజాతీయాహంకారముతో గర్వపడుచుండెడి దక్షిణాఫ్రికాలోని భారతీయులను తృణీకరించుచున్న స్మట్సు నేవాని ప్రక్కనే యీ భారతీయ ప్రతినిధులు కూర్చుండవలెను ప్రభుత్వమువారికి ప్రక్క తాళము వేయుచు "భళా బళీ" యను చుండెడి యిద్దరిని ఇండియా ప్రతినిధులుగా నిర్ణయించి పంపుటలో వేవలు ప్రభువు వివేకతో వ్యవహరించెనా? అటువంటి వారిని పంపకుండా, జనహరిజనులు గాటనే జెయిలు నుండి విడుదలచేసి ఆయనచే సాన్ ఫ్రాంసిస్కో సభకు పంపినట్లయితే అగ్రభాగమైన రాజ్యాంగ వివేకము తద్వారా వ్యక్తమయ్యేది. దేశంలోని పెద్ద రాజకీయ పక్షములవారిని తమ ప్రతినిధులను నిర్ణయించి తనకు తెలియజేయవలసినదిగా వైస్రాయి కోరియుండవలసినది. ఆ విధంగా చేస్తే, వెనుకటి ద్వేష భావాలన్నీ అంకురించి పోతాయి.

సర్ యస్. గోపాలస్వామి అయ్యంగారు పై తీర్మానమునకు యీ క్రింది సవరణ తీర్మానమును ప్రతిపాదించారు

సాన్ ఫ్రాంసిస్కో సభకు ఇండియా ప్రభుత్వమువారు పంపించెడి ప్రస్తుతరాయబారవర్గమునకు ఇండియాలోని రెండు పెద్దరాజకీయపక్షముల తాలూకు కేంద్ర శాసనసభ్యులచే ఎన్నుకోబడిన ఇద్దరు మెంబర్లను చేర్చవలెను. ఈ సవరణ తీర్మానమును ప్రతిపాదిస్తూ గోపాలస్వామయ్యంగారు యిలా చెప్పారు.

ప్రపంచములో స్థిరమైన శాంతి ఏర్పడుటకు స్వతంత్రరాజ్యాల సమాఖ్యయొక్క ఏర్పడవలెనేయు, అట్టి సమాఖ్యలో స్వతంత్ర భారతదేశము సంతోషపూర్వకంగా చేరగలదనియు అఖిల భారత కాంగ్రెసు కమిటీ తీర్మానించి యుండెను. డంబార్టను ఓక్సు నగరంలో మిత్రరాజ్యాల ప్రతినిధులు ఏవిధమైన అంతర్జాతీయ శాంతి రక్షణ విధానమును సూచించియుండిరో అట్టి విధానమును కాంగ్రెసుమహాసభవారు రెండుసంవత్సరముల క్రిందటనే సూచించి యుండిరి. ఈ విధంగా కాంగ్రెసు తీర్మానమును తయారుచేసిన నాయకులు యిప్పుడు బందిఖానాలో ఉన్నారు. గవర్నమెంటుకు కించిత్తయినా రాజకీయ వివేకమున్నట్లయితే, ఆ నాయకుల్ని విడిచిపెట్టాలి.

వి. వి. కలిక్కారుగారు:— భారతదేశం స్వపరిపాలనదేశం కానంతవరకు సాన్ ఫ్రాంసిస్కో సభతో భారతదేశానికి రెట్టి సంబంధమూ అక్కరలేదు.

ప్రభుత్వ సభ్యుని సమాధానం

విదేశాంగ వ్యవహార కార్యదర్శియగు సర్ ఓలాఫ్ కారోగారు సమాధానమిచ్చుచు ఇలా చెప్పారు:-

ఈ తీర్మానము యొక్క సద్భావమును దీని సవరణ తీర్మానంలో గల సద్భావమును నేను హర్షించుచున్నాను. బ్రిటిషు సామ్రాజ్యంలో చేరిన రాజ్యాలనుంచి పంపబడే ప్రతినిధులు ప్రభుత్వపు మంత్రులుగా ఉండాలి. ఇతర రాజ్యాలలో బాధ్యతాయుత స్వపరిపాలనం ఉన్నది గనుక ఆరాజ్యాల విషయంలో తగాదా లేదు. కాని, ఇండియా విషయంలో రాష్ట్రములందు బాధ్యతాయుత ప్రభుత్వముండి. కాని, కేంద్రంలో లేదు. రాష్ట్రాలలో బాధ్యతాధికారం వహించి మంత్రులుగా నుండుటకు నిరాకరించిన వారిని యీ రాయబారవర్గంలో చేర్చడం సాధ్యంకాదు. ఏకారణం చేతనైనా నేమి వారు అధికారబాధ్యత వహించము అన్నారు.

హుస్సేను యిమాంగారు:— వారికి అధికారం ఇస్తామన్నా వారెవరు.

సర్ ఓలాఫ్ కారోగారు:— క్రిప్సుగారు యిస్తామన్నారు. భారతదేశపు పరిపాలనాధికార భారమును వహించుటలో మేము సంబంధం కల్పించుకొనము కాని, భారతదేశం తరపున అంతర్జాతీయ సభారంగములలో మేము హాజరవుతాము అని జవాబు చెప్పడానికి వీలులేదు. నాస్వదేశమైన ఇంగ్లాండులో అనేకపార్టీలు ఉన్నాయి కాని, విదేశాంగ వ్యవహారం సమస్యలు వచ్చినప్పుడు అన్ని పార్టీలు ఏకమై ఒక్కమాట మీద నిలవబడుతాయి స్వదేశరక్షణ సమయమై ఏర్పడినా నిర్ణయించవలసినప్పుడుకూడా ఇంగ్లండులో అన్నీ పార్టీలు ఏకమవుతాయి. ఇండియాలోకూడ అటువంటి తత్వం అలవాటుకావాలి భారతీయులకు అటువంటి ధోరణి అలవాటైతే, రాజకీయ వ్యవహారములలో భారతీయుల దృక్పథం పూర్తిగా మారిపోతుంది.

సర్ మహమ్మద్ ఉస్మానుగారు

ఉస్మానుగారు ఉపన్యసిస్తూ యిలా చెప్పారు.

గాంధీయన్నా జిన్నాయన్నా రోజులకొలదీ పరమ వైరమైచర్చించిన ప్రతికీ, వారిలో వారికి వివాదం పరిష్కారం కానేలేదు అటువంటివారి పార్టీల తరపు నాయకులు సాన్ ఫ్రాంసిస్కో సభకు వెళ్లుటవల్ల రాజకీయ ప్రతిష్టంభన పరిష్కారమేమిన్నీకలుగజాలదు. క్రిప్సుగారు కొన్ని సమాధాన పద్ధతులను సూచిస్తే ఆ సూచనలను కాంగ్రెసు పార్టీయన్నూ ముస్లిం లీగు నున్నాని రాకరించాయి. వైస్రాయి కార్యవర్గ సభ్యులు స్వతంత్రాధికారులు. నాడిపార్టుమెంటులో వైస్రాయి ఎప్పుడున్నూ జోక్యం కలుగజేసికోలేదు. కనుక ప్రభుత్వ కార్యవర్గసభ్యులు ఇతరులపలలో బడియున్న తాబేదారులు కారు. ఇప్పుడు సాన్ ఫ్రాంసిస్కో సభకువెళ్లికి ప్రతినిధులు ఎవరపక్షమున ప్రతినిధులుగా పోవుచున్నారని ప్రశ్నించవచ్చును. స్వతంత్ర ఇచ్ఛానుసారంగా చేరి నటువంటి భటులుగల సైన్యం ప్రపంచంలో కెల్ల పెద్ద సైన్యం సమకూర్చుటకు ఏ ప్రజలు తోడ్పడిరో అట్టి ప్రజల తరపున ప్రతినిధులుగా పోతున్నారు.

శత్రురాజ్యాలను ఓడించుటకు భారతదేశానికి యుద్ధ భటులు లేకుండా చేయుటకును మిత్రరాజ్యాలకు ఏ ప్రభుత్వం తోడ్పడినదో ఆ ప్రభుత్వం తరపున ప్రతినిధులుగా పోతున్నారు.

తిరుమలరావుగారి ప్రత్యుత్తరం

తిరుమలరావుగారు తిరిగి జవాబు చెప్పుచు ఇట్లుపన్యసించిరి:—

క్రిప్సు సూచనలు చాలా అవమానకరంగా ఉండడం వల్లనే కాంగ్రెసువారు ఆ సూచనలను నిరాకరించారు. ఏ సైన్యనివహము తరపున ప్రతినిధులుగా నున్నామని ప్రభుత్వ కార్యవర్గ సభ్యులు వాదిస్తున్నారో వారికి ఆ సైన్యంలోనే వారే ఎంతమంది వోట్లు యివ్వగలరో పరీక్షిస్తే, ఆసైన్యం తరపునకూడా యీ కార్యవర్గ సభ్యులు ప్రతినిధులు కారని శేషం కాగలదు. అమెరికాలో భారతీయులకు స్థిరవాసపు హక్కుల నొసంగెడి చట్టమును శాసించుటకు అమెరికా శాసనసభలు సమ్మతించలేదు. అమెరికావారి స్వజాత్యహంకారమే అందుకు కారణం.

తిరుమలరావుగారి తీర్మానమునకు వోట్లు గైకొనగా అనకూలురు 15 ప్రతికూలురు 24 మంది అగుటచే తీర్మానము ఓడిపోయెను. గోపాలస్వామి అయ్యంగారి సవరణ తీర్మానము వోట్లు లెక్కించకుండానే సభవారిచే నిరాకరింపబడెను.

సభ తిరిగి రేపు సమావేశమగును.

మదరాసు ధరలు

మదరాసు, మార్చి 22:

వేరుసెనగ: (531 పౌ॥ బా॥ 1-కి ఎక్సు కోస్తా గిడ్డంగులు) క్రొత్తరకం మెషినవ్వు డిలా అపీనువెం 59-0-0 59-12-0 వేరుసెనగనూనె (ఇంగ్లీషుకాండి 500 పౌను గంది) 1-కి పెక్కురకం 152-0-0 ఎక్సు పెల్లర్ (సేల్స్ టాక్సుతో నహా) 160-0-0 పెంకాయనూనె 38 పౌనుగల డబ్బా 1-కి 20-0-9 కొబ్బరి కాయలు (సిలోనురకం) 1100-కి 130-0-0 150-0-0: రెండోరకం కొరడాచేరి 95-0-0. 105-0-0: ఆముదము (మిల్ డిలివరీ) ఎక్సు పెల్లరు పర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులుగంది 200-0-0. పత్తెర: కాయలు 52-6-0 53-1-0.

బంగారు, వెండి: నేటి మధ్యాహ్నం 1 గంటకు నవరను 1-కి (చిల్లరధర) 50-8-0 పెట్లా బంగారుశుద్ధం 72 8-0. పీనువెండి శుద్ధం 100-కి (రెడి) 130-0-0 శుద్ధం వెండి 1-కి 1-5-0. సేల్సుటాక్సు ప్రత్యేకం.

న్యూయార్కు దూదిమార్కెటు

న్యూయార్కు, మార్చి 21

న్యూయార్కు దూది: మే 22.10 / 22.10 జూలై 21.79 / 21.80 అక్టోబరు 21.17 / 21.18 డిసెంబరు 21.06 / 21.06 జనవరి 21.00 / 21.00 మార్చి 20.96 / 20.96 మే 20.82 20.82 జూలై 20-55/20-55.

అక్టోబరు — —

మిడ్లింగ్ హోజరు	22.45
జూలై (గరిష్టధర)	21 80
(కనిష్టధర)	21 67

జూలై వాయిదా ధరలు

నేటిప్రారంభం వెం	21.77
నిన్న ..	21 80
నేడు ముగింపు వెం	21.79
నిన్న ..	21.78

ఇండియన్ బ్యాంకు, లిమిటెడ్.

హెడ్ ఆఫీసులోను, బ్యాంకుబ్రాంచీలలోను యిపుడు రు 10,000 లు అంతకు మించిన మొత్తములకు సీజన్ డిపాజిట్లు

3 మొదలు 6 మాసములవరకు దిగువ తెలిపిన వడ్డీ రేటుప్రకారము తీసికొనబడును.

3 నెలలు	...	2¼% సంలకు
4 & 5 నెలలు	...	2½% ,,
6 నెలలు	...	2¾% ,,

1945 సెప్టెంబరు 30-వ తేదీకి మించి యే డిపాజిటుగూడ నిలవ యుండగూడదు.

ఎన్. గోపాలఅయ్యరు,
శెక్రటరి.

IBN/102

మీ అదృష్టంలో ఏమి వ్రాసివున్నది?

మీరు వచ్చే సంవత్సరములోగా ఘటిల్లే శుభాశుభ సమాచారాలన్నీ అవి రానున్న సమయమునకంటే ముందే తెలుసుకోవలెనంటే నేడే ఒక కార్డుమీద మీయొక్క అడ్రసు, ఎదోక పువ్వుయొక్క పేరూ వ్రాసి పంపండి. అంతే, ఇక మేము జ్యోతిష విద్యాగణితానుసారం మీకు రానున్న పన్నెండు నెలలలో గలిగే లాభనష్టాలు, ఏ వ్యాపారంలో లాభమువుతుంది? రూపాయలు ఎట్లా దొరుకుతవి, దినవృత్తి ఎప్పుడు దొరుకుతుంది, నౌకరీలో అభివృద్ధి, సతీపతులసౌఖ్యమూ, ఆరోగ్యం, వ్యాధి, దూరప్రయాణం, వ్యాజ్యం లేక పరీక్షలో సాఫల్యమూ, పెండ్లిగిండ్లి, భూమి లేక ఆస్తి కలని సుఖము, ఎవరితోనైనా స్త్రీ ప్రీతిస్నేహము, లేక లాభము, వ్యాపారం, లాటరీ లేక ఏ అజ్ఞాతవశంగానైనా ధనప్రాప్తి మొదలైన విషయాలను మీకార్డు చేరినతేదీ లగాయతూ ఒక సంవత్సరంలోపల ఘటిల్లేవాటినీ వివరంగా అనగా నూ॥ క్రమముగా సత్ఫలమును వ్రాసి కేవలం ఒక్క రూపాయి పావలాకు వీ. పీ. ద్వారా పంపుతాము. పోస్టుఖర్చు వేరు. దురదృష్టాన్ని అదృష్టంగా మార్చుకోడానికి ఉపాయం కూడా వ్రాసి పంపుతాము. అందువల్ల వచ్చే కష్టాలకు తప్పించుకోవచ్చును. ఒక్కసారి పరీక్షచేయనే తెలుస్తుంది మేము జ్యోతిష విద్యలో ఎంతగట్టివాళ్లమైందీనీ! ఇది తప్పని రుజువుచేస్తే ఇచ్చిన కిమ్మతు డబ్బు వాపసుచేస్తాం. 4 (2-30)

SAT NARAIN JOTISH ASHRAM, (A. P .M.) Jullunder City.

★ తేనెటీగలు తేనెను చీమలు బియ్యమును కూడ బెట్టుకుంటాయి



కాని వాటికి తిరిగి లభించేది అవి కూడ బెట్టినది మాత్రమే-అది అయినా ఎవరూ దొంగిలించకుండా వుంటేనే!

నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్సు కొనినట్లయితే

కూడ బెట్టిన యావత్తు డబ్బు 12 సంవత్సరాలలో నూటికి 50 వంతుల చొప్పున పెరుగుతుంది

ఇవి 10, 50, 100, 500, 1000 రూపాయల ఖరీదులలో అమ్మబడును. 8 సంవత్సరాల తరువాత. వాటిపైచ్చు వడ్డీతోసహా, వాటిని అమ్ముకొని డబ్బుచేసుకోవచ్చును. పైగా ఈదనంమీద ఆదాయంపన్ను వుండదు. సేవింగ్స్ స్టాంపులనుకొని - తేనెటీగలమాదిరిగా క్రమంగా మీరు కూడబెట్టుకోగలరు. సేవింగ్స్ స్టాంపులు 1 రూపాయి, 8 అణాలు, 4 అణాలు ఖరీదులో అమ్మబడును. ఇవి పెరిగిన తరువాత నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్లుగా మార్చుకోవచ్చు.

సర్టిఫికేటులను, స్టాంపులనుకూడా సులువుగా ప్రభుత్వపు అనుమతివున్న ఏజంటులవద్దగాని, సేవింగ్స్ బ్యూరోలలోగాని, పోస్టాఫీసులలోగాని కొనవచ్చును.

★ తేనెటీగలు లాగ కూడ బెట్టండి.

TG AAA 1237

రీటా

తలవెంట్రుకలను పెంచును

రీటా కుదుళ్లకు బలమునిచ్చి, నిగనిగలాడు నిడుపాటి వెంట్రుకలను పెంచుటకు అద్భుతమైన హెయిర్ టానిక్.

తలవెంట్రుకలు రాలుట, నెరయుట, చుండ్రు, బట్టతల, పేనుకొరుకు ఇంకను తలవెంట్రుకలకు సంబంధించిన సమస్త వ్యాధులకు రీటా అమోఘముగ పనిచేయును. వేనకువేలు వాడి గుణమును పొందియున్నారు. మీరుకూడ నేటినుండియే రీటా వాడుడు.

రీటా హిందూదేశమంతట దొరకును.

వెల సీసా 15 అణాలు.

పుష్పవల్లి: నాకు నుమారు ఒక సంవత్సరమునుండి తలవెంట్రుకలు బాగుగ ఊడిపోవుచుండెను. రీటా వాడినప్పటినుండియు తలవెంట్రుకలు రాలుట తగ్గిపోయినది. రీటా నా కురుల సౌందర్యమును కాపాడుటకు బాగుగ పనిచేసినది. ఇది చాలా శ్రేష్ఠమైన హెయిర్ టానిక్ అని నా అభిప్రాయము.

రీటా హెయిర్ టానిక్

Edited Printed & Published by S.SambhuPrasad at the Andhra Patrika Press, 7 Thambu Chetty St., Madras